నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 20 మే 2023

బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ.11లక్షలు

నవతెలంగాణ-మంగపేట



మే 1 నుండి 10వరకు జరిగిన శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గర్భాలయం, రమా సత్యనారాయణ స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి, వేణుగోలస్వామి, దైత అమ్మవారు, చింతామణిల వద్ద ఏర్పాటు చేసిన హుండీల ఆదాయం లెక్కించగా రూ.11లక్షల4వేల360 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రవణం సత్యనా రాయణ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మదాయశాఖ పరకాల డివిజన్ పరిశీలకులు అనిల్ కుమార్, చైర్మన్ నూతుల కంటి ముకుందం పర్యవేక్షణలో హుండీల లెక్కించినట్టు తెలిపారు. ప్రధాన ఆలయం ఉపాలయాలలో సుమారు 13 హుండీలను ఏర్పాటు చేయగా వచ్చిన కానుకలను లెక్కించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, పవన్ కుమారాచార్యులు, మణుగూరు శ్రీవారి సేవా సమితి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో లే ఔట్ నాలా కన్వర్షన్ మునిసిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమ వెంచర్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి తాసిల్దార్, మునిసిపల్ కమిషనర్ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న 15 అక్రమ వెంచర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం 15 వెంచర్లకు సంభందించిన అనుమతి పత్రాలు పూర్తి వివరాలను వారం రోజుల్లో చూపించాలని అన్నారు. లేదంటే వెంచర్ నిర్వహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తాసిల్దార్ ఎండి ఇక్బాల్, మునిసిపల్ ఇంచార్జ్ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సుందరయ్య పోరాట స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలి





గార్ల, పినిరెడ్డిగూడెం, ముల్కనూరు లో వర్ధంతి ఉత్సవాలు

వర్ధంతి కార్యక్రమం లో భాస్కర్, సోమయ్య పిలుపు

నవతెలంగాణ-గార్ల

సోవియట్ విప్లవ స్ఫూర్తితో దేశంలో కష్ట జీవుల కోసం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయ వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య అన్నారు. సీపీఐ(ఎం) అగ్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని మండల కేంద్రం లోని సుందరయ్య స్థూపం వద్ద, మండల పరిధి పినిరెడ్డిగూడెం,ముల్కనూరు గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. దున్నే వాడికి భూమి కావాలని,పేదలకు భూ పంపిణీ చేయాలని,కార్మికుల కు హక్కులు కల్పించాలని సుందరయ్య చేసిన పోరాట స్ఫూర్తి దేశంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. తెలంగాణలో నైజాం సంస్థానాన్ని కూకటి వేళ్లతో పీకిన మహత్తరమైన సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు వెదజల్లి వీర గాథల్ని పండించిన గొప్ప మహనీయుడు సుందరయ్య అని అన్నారు. కుల భేదాలు లేని సమాజం కావాలని తన పేరులో ఉన్న రెడ్డి పదాన్ని తొలగించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు సాధించిపెట్టిందని చెప్పారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ పార్ల మెంటరీయన్ సుందరయ్య పోరాట స్ఫూర్తితో దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, దళితులు అందరికీ దళితబంధు, భూమి లేని దళితులు, గిరిజనులకు భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా పినిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ నిర్మాణదక్షుడు దాసరి వెంకటయ్య జెండాను ఎగురవేశారు. అనంతరం డప్పు వాయిద్యాలతో ఎర్ర చీరలు, చొక్కాలు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా,మండల కమిటీ సభ్యులు కె.కవిత, బి.హరి, యం.గిరి, వి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఎల్లయ్య, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, యం.నాగమణి, రామకష్ణ, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్ చార్జ్ పి.రవి,ఖమ్మం జిల్లా డివైఎఫ్ ఐ మాజీ కార్యదర్శి యం.ఉపేందర్, శోభ, లోకేశ్వరావు,మాజీ ఎంపిటీసి వి.పద్మ,వార్డు సభ్యురాలు బి.ఝాన్సీ, మండల,శాఖ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రతి ఒక్క సీపీఐ(ఎం) కార్యకర్త సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాలు అతిథి గృహంలో వాజేడు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి అధ్యక్షతన సుందరయ్య 38వ వర్ధంతి సభ జరిగింది .ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కష్టా రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో దళితులు, గిరిజనులు బడుగు బలహీన వర్గాల కోసం ప్రతి ఒక్క కార్యకర్త కషి చేయాలని అన్నారు. అప్పుడే మనం సుందరయ్య సమర్పించే ఘన నివ్వాలని అన్నారు. ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి , పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ ,రత్నం రాజేందర్ ,లక్ష్మయ్య ములుగు జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు ,గఫూర్. .కుమ్మరి. శ్రీను జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానం వాసు ముఖ్య నాయకులు చిట్టెం ఆదినారాయణ, గుండమల్ల ప్రసాదు, కట్ల నరసింహ చారి, కష్ణ బాబు ,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



అస్తమించని విప్లవ సూర్యుడు పుచ్చలపల్లి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అస్తమించిన ఎర్రని విప్లవ సూర్యుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా బంధు సాయిలు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య అసలు పేరు సుందర్ రామిరెడ్డిగా ఉన్నప్పటికీ ప్రజల మనిషిగా పేదల బంధువుగా ఉండేందుకు సుందర రామిరెడ్డిఅనే పేరును తీసేసుకొని సుందరయ్యగా పిలవబడిన గొప్ప నేతగా సుందరయ్య మిగిలారని తెలిపారు. సుందరయ్య ఆశయస్ఫూర్తితో పేద ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. పేద ప్రజలకు గుడిసెలు దక్కేంతవరకు సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని భరోసానిచ్చారు. పేద ప్రజల శ్రేయస్సు ముఖ్యమని పేద ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉద్యమాలను ఉద్ధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు అతికూరి శ్రీకాంత్, నాయకులు రమేష్, కోమల ,నరేష్ ,వెంకటేష్, సుశీల శేఖర్ ,అఖిల్ ,శ్రీధర్, సురేష్ ,మహేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



సుపరిపాలన ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి

నవతెలంగాణ-తరిగొప్పుల

బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే సుపరిపాలన అందిస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ విధానాల పట్ల అందరిలో అభిమానం ఉందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి అన్నారు. బీఆర్ఎస్ తరిగొప్పుల మండల ప్రతినిధుల విస్తత స్థాయి ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలో కోలాహలంగా జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రజలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా నిరంతరం కషి సాగుతోందని తెలిపారు. కార్యకర్తల కషి కారణంగానే తాము పదవుల్లో ఉన్నామనే సత్యాన్ని నిత్యం గుర్తుంచుకుటామని వివరించారు. ప్రజా సంక్షేమానికి కషి చేస్తామని, కార్యకర్తల బాగోగులకు ప్రాముఖ్యత నిస్తామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును అవహేళన చేసిన వారికీ సైతం విస్మయం కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని అన్నారు. అన్ని వర్గాల స్వాలంభనకు కృషి జరుగుతోందని అన్నారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నట్టు తెలిపారు. 50 ఏండ్లలో చేపట్టని పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజలను విభజించి పబ్బం గడుపుకునేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణా అభివద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందని అన్నారు. పేపర్ల లీకేజీ లకు సైతం పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ వెన్నంటే నిలిచిన జనగామ ఎమ్మెల్యే ను గెలిపించుకోవడంతోపాటు మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ మోహన్ రెడ్డి,ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, జెడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి, జూమ్ లాల్ నాయక్, డీసీసీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్‌లు, పలు గ్రామాల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం 22న ధర్నా

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 22న నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మానుకోటలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ స్వప్న అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. కేజీబీవీ, యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఎస్వోలు, సిఆర్‌టిలు, ఇతర సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిఆర్సికి అనుగుణంగా బేసిక్ పే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేర్ టేకర్ లను నియమించాలని, వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు. కోరా రెగ్యులరైజేషన్ చేయాలని, అధికారుల వేధింపులు ఆపాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీలు యు ఆర్ఎస్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ మే 22న స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించబోయే ధర్నాకు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ , జిల్లా కార్యదర్శి ఎమ్ మంజుల , వై శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బాలుడి మృతి

నవతెలంగాణ-వాజేడు



గోదావరి లో స్నానానికి వెళ్లి ప్రమాద వశాత్తు బాలుడు మృతి చెందిన ఘటన టేకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై రుద్ర హరీష్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలం కోయ విరాపురం గ్రామానికి చెందిన కోర్స నవీన్(16) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతని స్నేహితులతో కలిసి టేకులగూడెం గ్రామంలో వివాహానికి హాజరై.. అనంతరం టేకులగూడెం శివారులో గల గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మతి చెందాడు. మతదేహాన్ని జాలర్ల సహాయంతో వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఏటునాగారం ప్రభుత్వాసుపత్రికి తరలించి బంధువులకు అప్పగించారు. తండ్రి కోర్స నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుద్ర హరీష్ తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

చీఫ్‌విప్ దాస్యం, ఎంఐయూడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్

నవతెలంగాణ- హనుమకొండ



వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఐయూడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ లోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్యతో కలిసి జి డబ్ల్యుఎంసి, కుడా రెవెన్యూ పబ్లిక్ హెల్త్ ఇరిగేషన్ అధికారులతో అభివద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ లోని 4 నియోజకవర్గాల్లో చేపడుతున్న అభివద్ధి పనులు, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతి, తాగునీటి సరఫరా పై సమీక్షించారు. అన్ని ప్రాంతాల్లోని చివరి ఇంటి వరకు ప్రతి రోజు నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే చేపడుతున్న 33 ప్రధాన నాలాల పూడికతీత పనులు ఈనెల చివరికల్లా పూర్తి కావాలన్నారు. లోతట్టు ప్రాంతాలు నీటిలో మునగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్న 51 కాలనీల్లో మిషన్ భగీరథ రెండో విడతలో నీటిని సరఫరా చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. స్మార్ట్ సిటీ పథకం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో తాగునీటి సరఫరా నిర్వహణలో ప్రతిపాదించిన 125 మంది సిబ్బందిని నియమించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ముంపు నివారణ నిధులు మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించాలన్నారు. అంతకుముందు కాలోజీ కళాక్షేత్రం పనుల పురోగతిని పరిశీలించి ఆగస్ట్ 15 కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాజీపేట్ జంక్షన్‌ను పరిశీలించి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అదనపు కలెక్టర్లు తానాజీ, సంధ్యారాణి, బల్దియా కూడా ఇరిగేషన్ రెవెన్యూ పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే టియుడబ్ల్యూజే హెచ్143 లక్ష్యం

అల్లం నారాయణ కృషితోనే ఇండ్ల స్థలాల సాధన సాధ్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సహకారంతో భూపాలపల్లి

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం కషి : టీయూడబ్ల్యూజే హెచ్-143

నవతెలంగాణ-భూపాలపల్లి



జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే టియూడబ్ల్యూ జే హెచ్ 143 లక్ష్యమని భూపాలపల్లి జిల్లా కమిటీ స్పష్టం చేసింది. ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాల కేటాయిస్తూ గురువారం రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని టియూడబ్ల్యూజే హెచ్-143 భూపాలపల్లి జిల్లా కమిటీ స్వాగతిస్తూ కతజ్ఞతలు తెలిపింది. ప్రధానంగా సీఎం కేసీఆర్ గతంలో ఖమ్మం ఇచ్చిన మాట ప్రకారం నేడు వారికి ఇళ్ల స్థలాల కేటాయించడం ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది. టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతత్వంలోనే ఇండ్ల స్థలాల సాధన సాధ్యమవుతుందని మరోసారి రుజువు అయింది. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ ఇల్లందు క్లబ్‌లో జిల్లా కమిటీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, కోశాధికారి మంతెన సమ్మయ్య, తెంజు జిల్లా అధ్యక్షులు అంబాల సంపత్ మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక యూనియన్ టీయుడబ్ల్యూజే హెచ్ 143 అని స్పష్టం చేశారు. అల్లం నారాయణ నేతత్వంలో ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టిడబ్ల్యూజే హెచ్ వన్ ఫోర్ త్రీ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. భూపాలపల్లి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి కలెక్టర్ భవేష్ మిశ్రాకి వినతిపత్రం అందజేశామన్నారు. వారు సానుకూలంగా ఉన్నారనీ తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం తో పాటు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్, చెరుకు సుధాకర్, టిపిజేఏ జిల్లా అధ్యక్షులు జాలిగం రాజు, ప్రధాన కార్యదర్శి బండ మోహన్, సత్యనారాయణ రంజిత్, పథ్వీరాజ్, రాంబాబు,వెంకట్, జగన్, రమేష్, సుధాకర్, శ్రీను, విజయ్, సతీష్, శ్రీనివాస్, ఇమ్రాన్, ప్రవీణ్, పవన్, కమలాకర్, శ్రీనివాస్, సజన్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ- కోల్ బెల్ట్



ఈనెల 21,22 తేదీలలో గోదావరిఖని శారద నగర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలో ని కేటీకే-5 లో సెకండ్ షిఫ్ట్ లో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను రాజయ్య కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కార్మికుల మారు పేర్ల సరిచేయాలని, అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, టెక్నీషియన్, ఎస్ డి ఎల్ ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇచ్చి అదే గ్రేడ్లో ఉంచాలని, సింగరేణిలో పనిచేసే క్వార్టర్స్ లేనటువంటి కార్మికులకు 250 గజాల భూమి ఇచ్చి వాళ్లకు వడ్డీ లేని రుణము ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో జరిగే 16వ రాష్ట్ర మహాసభల్లో తీసుకునే కర్తవ్యాలు,చేసే తీర్మానాలు సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్ణయము తీసుకుంటుందని, సభలకు భూపాలపల్లి నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కాబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు జి .సత్యనారాయణ, రాములు, వెంకయ్య, భద్రయ్య రాములు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి కదిలిన విద్యాశాఖ యంత్రాంగం

గూగుల్ షీట్లో అటెండెన్స్ వేయాలని డీఈఓ ఆదేశం


విచారణ చేపట్టి ఉన్నత అధికారులకు చేరవేస్తా : ఎంఈఓ

నవతెలంగాణ-రాయపర్తి

నవతెలంగాణ కథనానికి విద్యాశాఖ యంత్రాంగం కదిలింది. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఈనెల 12వ తేదీన నెంబర్ 79/జీఈఎస్/2023 జీవో జారీ చేస్తూ ప్రతి సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ అసిస్టెంట్ లేదా క్లర్క్, అటెండర్ విధులకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయగా ప్రధానోపాధ్యాయులు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ పాఠశాలలు డుమ్మా కొట్టడంతో నవతెలంగాణ జీతం ఫుల్లు విధులు నిల్లు అనే కథనం శుక్రవారం ప్రచురించింది. దాంతో జిల్లా విద్యాశాఖ యంత్రాంగం స్పందించింది. ఈ విషయంపై ఎంఈఓ నోముల రంగయ్యను వివరణ కోరగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పాఠశాలలో విధులకు హాజరుకాని ప్రధానోపాధ్యాయులు తదితర బాధ్యులపై నివేదిక ఏర్పాటు చేసి జిల్లా ఉన్నతాధికారులకు చేరవేస్తా అని తెలిపారు. డీఈఓ వాసంతి ఆదేశాల మేరకు నేటి నుండి గూగుల్ షీట్లలో అటెండెన్స్ వేయడం జరుగుతుందని తెలిపారు. హై స్కూళ్లలో బాధిత ఉపాధ్యాయులు విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు. లేనిఎడల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా విధులకు ఎగనామం పెడుతున్న సదరు సార్లు గురువింద గింజ మాదిరిగా ప్రవర్తిస్తూ.. గొప్పలు చెప్పుకోవడంలో తమకు సాటి ఎవరూ లేరు అన్నట్లుగా తాటాకు చప్పుళ్ల మాటలు చెప్పడం కోస మెరుపు..



జీతం ఫుల్... విధులు నిల్..!



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పి జె సురేందర్ రెడ్డి హెచ్చరించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న దష్ట్యా, కొందరు వ్యాపారులు మధ్య దళారులు రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తనాలు విక్రయి%శీ%చే అవకాశం ఉందని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరాను, నాసిరకం ఎరువులను అరికట్టేందుకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల అన్నదాతలు మోసపోకుండా సమర్ధవంతంగా పనిచేయాలని, నకిలీ విత్తనాల ప్రట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్పీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణ పై చేపట్టిన చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలని, ఎస్పి గారు పేర్కొన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకత నేరాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. వాటి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పోలీసు అధికారులు పని చేయాలని అన్నారు. సీసీ టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణకు సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) వి శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ(ఏఆర్) వి శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, వర్టికల్ డిఎస్పి కిషోర్ కుమార్ జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

టీబీ రహిత జిల్లాగా పేరు తేవాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని మండల కేంద్రాలలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామాలవారిగా టిబి బారిన పడిన వారిని గుర్తించి వారికి తగిన పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ మేరకు తగు సలహాలు సూచనలు చేసి అవసమేరకు మందులు అందచేయాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ బారిన పడిన ప్రతి వ్యక్తి పేర ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. పిహెచ్‌సిల వారిగా టీబి ల్యాబ్ టెక్నిషియన్‌లను నియమించాలని అన్నారు. లేదంటే వైద్య ఆరోగ్య శాఖ కు సిఫార్సు చేయాలని అన్నారు. జిల్లాలోని మహా ముత్తారం,పలిమెల, మల్హర్ మండలాల్లో హెల్త్ సబ్ సెంటర్‌లకు దూరంగా ఉండే ఆదివాసీ గ్రామాలను గుర్తించి నిరంతరం వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, ఎంసిహెచ్ పీఓ శ్రీదేవి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రభుత్వ మత్స్య సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని చేపల పెంపకంతో ఆర్థిక సాధికారత వైపు గిరిజన మత్స్య పారిశ్రామిక సంఘాలు పయనించాలని ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తక్కలపాడు చెరువులో నైపుణ్యత పరీక్ష నిర్వహించారు. మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో వలలు విసరడం, ఈత కొట్టడం, వల లాగడం లాంటి మూడు రకాల పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఉచిత చేప పిల్లలతో పాటు, తెప్పలు75 శాతం రాయితీ తో మోటార్ వాహనాలు ఇస్తుందన్నారు. జీవిత బీమా పథకం కింద 5లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, మరొకటి మత్స్య పారిశ్రామిక సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క, బయ్యక్కపేట సర్పంచ్ గుగ్రం రమా సమ్మిరెడ్డి, కొమురం ప్రభాకర్ పెసా కోఆర్డినేటర్, చందా మహేష్, తాడ్వాయి మత్స్య సొసైటీ అధ్యక్షుడు మల్లెల మనోహర్, తాడ్వాయి మత్స్య సొసైటీ అధ్యక్షుడు బంగారి సాంబయ్య, బయ్యక్కపేట మత్స్య సొసైటీ అధ్యక్షుడు ఎలా శ్రీకాంత్, మత్స్య సిబ్బంది క్రిష్ణ, పెసా మోబిలైజర్స్ నార్లాపూర్ అళ్ళెం రాజేష్, తాడ్వాయి అళ్ళెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - ములుగు

మండలంలోని పతిపల్లి, కాశిందేవి పేట సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో శనివారం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ విద్యుత్ లైన్, సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు జరుగనున్న నేపథ్యంలో ఈ అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 8గంటల నుంచి మధ్యా హ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. సబ్‌స్టేషన్‌ల పరిధి గ్రామాల విద్యుత్ వినియో గదారులు సహకరించాలని ఏఈ కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన పెండ్యాల శివ (23) ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఎస్సై అభినవ్ తెలిపిన కథనం ప్రకారం గత శుక్రవారం రాత్రి శివ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మల్హర్‌రావు

వీఆర్ఏలను రెగ్యులరైజ్ చెయాలని, పేస్కేల్ అమలు చేయాలని వీఆర్ఏ సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలు,పోరాటాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ సీఎం కేసీఆర్ గురువారం కేబినెట్ లో రెగ్యులరైజ్, పేస్కెల్ విషయాలను ప్రస్తావించిన నేపథ్యంలో మండల వీఆర్ఏ జేఏసీ చైర్మన్ రాజబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలు మదు,మహేష్,కుమార్,రవి,శ్రీను, వీరస్వామి,నరేశ్ పాల్గొన్నారు.



వీఆర్ఏల క్షీరాభిషేకం

నవతెలంగాణ-గణపురం

సీఎం కేసీఆర్ క్యాబినెట్ సమావేశంలో వీఆర్ఏల క్రమబద్ధీకరణ చేసి నందుకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో కెసిఆర్ చిత్రపటానికి వీఆర్ఏల సంఘం అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించినందుకు కతజ్ఞతలు తెలిపారు. వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షులు మేరుగు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆకుదారి మల్లేష్ , కోశాధికారి ముక్కెర కుమార్, జనరల్ సెక్రటరీ గుడాల తిరుపతి తదితరులు పాల్గొన్నారురి



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - కాటారం

గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్ధీకరణ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కాటారం లో వీఆర్ఏ లు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలో వీఆర్ఏలు మూకుమ్మడిగా సంబురాలు జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాల యం ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా జేఏసి కో చైర్మన్ బందెల జితేందర్, మండల చైర్మన్ పట్టి లక్ష్మణ్, రమాదేవి, శ్రీకల, బొడ్డు సతీష్, బోధ శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, బందేల చంద్రయ్య, గద్దల సురేష్ పాల్గొన్నారు.



మండల కేంద్రంలో వీఆర్ఏల పాలాభిషేకం

నవతెలంగాణ -తాడ్వాయి

వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం వీఆర్ఏలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు సాయిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, సీఎం కేసీఆర్ కు కతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు విద్యార్హతలను బట్టి నచ్చిన శాఖల్లో ఉద్యోగం చేసే విధంగా వెసులుబాటు కల్పించడం ఆనందంగా ఉందని వీఆర్ఏలు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్,ఏ డిప్యూటీ తాసిల్దారులు సంఘీభావం తెలిపారు. వీఆర్ఏలు జనగాం సాంబయ్య, నాలి నాగేశ్వరరావు, చెన్నూరి కన్నయ్య, నారాయణ, చంద ప్రవీణ్, పుర్రి రమేష్, చందా సబిత వీఆర్ఏలు పాల్గొన్నారు.



వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కేబినెట్ ఆమోదం పొందిన సందర్భంగా ములుగు జిల్లా వీఆర్ఏలు కేసీఆర్ కు కతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పాండవుల మహేందర్, కో కన్వీనర్ గుర్రం తిరుపతి రాజు, ఉపాధ్యక్షుడు దాసు, ములుగు మండల అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు కోట వినత, నాగుల నరేష్, పరికిరాల మహేష్, బూరుగు సందీప్, సురేంద్ర, సందీప్, తాటి సంపత్, రజిత, మమత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పెద్దంపెట్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫారాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8:00గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని, 30 వార్డులలో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించి రోడ్లపై చెత్త చెదారం లేకుండా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్, కేటీఆర్ రమణారెడ్డి ఆదేశానుసారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ శుక్రవారం 8 వ వార్డ్ కౌన్సిలర్ నూనె రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు పాల్గొని మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. వార్డులోని వీధుల్లో మురుగు కాలువలో, రోడ్లపై చెత్తాచెదారం లేకుండా శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు. వార్డులన్నింటిని సుందరంగా తయారు చేయాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఈ నెల 19 నుండి 27 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న నీటి తొట్టిలు కూలర్లు పాత వస్తువుల్లో ఉండే నీటిని విలువ ఉంచరాదని అన్నారు. వారంలో ఒకరోజు డ్రై డేగా పాటించాలని తెలిపారు. కాలనీలలో 100 శాతం



ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టాలని, మూలాల విభజన సమర్థవంతంగా చేయాలని, సేకరించిన అన్ని వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేసి పారవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమిషనర్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు జక్కం రవికుమార్, మేకల రజిత మల్లేష్, వార్డు అధ్యక్షులు లక్కం దేవేందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పైడిపల్లి రమేష్ , ఫైన్ల తిరుపతి, తోటపల్లి సమ్మయ్య, రేణిగుంట్ల సంజీవ్, ముత్యాల రాజబాబు, సివిల్ కాంట్రాక్టర్ చాగర్ల రమేష్, మున్సిపాలిటీ జవాన్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని ఆందోళన

నవతెలంగాణ- కాటారం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... వరి కోతలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని వాపోయారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి పడిగాపులు కాస్తున్నామని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం తడిచి నష్టపో



యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, లక్ష్మణ్, మల్లయ్య, దిలీప్, అజీమ్, చింతల రాజు, బాలాజీ, స్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

మోటార్ వెహికల్ డ్రైవర్లకు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఎస్వి ఈసి క్యాంపులో లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్‌కు భద్రతపై శుక్రవా రం అవగాహన కల్పించారు. సింగరేణి వ్యాప్తంగా ఈనెల 17 నుండి 31 వరకు భద్రత వారోత్సవాల లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లైట్ మోటార్ వెహికల్స్ వాటి కదలికలు ఉద్యోగుల రవాణా వాహనాల నిర్వహణపై రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సాంబయ్య హాజరై అవగాహన కల్పించారు. లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్‌కు విధి నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై రక్షణ సూచనలు చేశారు. డ్రైవర్స్ ప్రతినిత్యం అప్ర మత్తతో ఉండి ప్రమాదాలు జరగకుండా రక్షణ పద్ధతులు పాటిస్తూ సేఫ్ డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రతి వెహికల్‌కు రెడ్ జెండా రెడ్ లైట్ తప్పక ఉండాలన్నారు. వాహనాల కండిషన్స్ చూసుకోవాలని డ్రైవర్స్ అందరూ విధిగా యూనిఫామ్ క్యాప్ షూ రేడియం జాకెట్ ధరించాలన్నారు. ఓపెన్ కాస్ట్‌లో నిర్దేశించిన పార్కింగ్ స్థలాలలో మాత్రమే పార్కింగ్ చేయాల న్నారు. ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరిగా పాటించా లని ఆయన డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ వారి విధులు బాధ్యతల గురించి వివరించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లా



డుతూ రక్షణ పద్ధతులు ఈ పక్షోత్సవాల సంద ర్భంగా సంవత్సరం పూర్తి కాలము ప్రతినిత్యం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రక్షణ పద్ధతులు పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీరు విశ్వనాథ్. ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్. సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ సిద్ధిరాములు, ఇంజనీరు మోహన్ రెడ్డి, వర్క్ మాన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, శ్రీనివాస్, ఎస్వి ఈసి వర్క్ షాప్ ఇన్‌చార్జిలు మల్లికార్జున్, శ్రీకాంత్ డ్రైవర్స్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు మహా నేత సుందరయ్య : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

కమ్యూనిస్టు మహా నేత సుందరయ్య అని సీపీఐ(ఎం) నేతలు కొనియాడారు. ప్రజానాయకుడు కష్టజీవుల పెన్నిధి దక్షిణ భారతదేశ కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాతలో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వాజేడు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దబ్బాకట్ల లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. రెడ్డి సామజిక కుటుంబంలో పుట్టి దొరల పెత్తానాన్ని వ్యతిరేకించి వెట్టిచాకిరీకి



వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా నేత సుందరయ్య అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం పెట్టి కూలిరెట్ల పెంపుకోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సుందరయ్య అని కొనియాడారు. రానున్న కాలంలో కార్మికుల వ్యసాయ కార్మికుల పేద ప్రజల సమస్యల పై పోరాటం చేయ టమే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, పార్టీ నాయకులు బచ్చల కృష్ణబాబు, సౌమ్య, జేజ్జరి ఆదినారాయణ, రమాదేవి, సీత, రామయ్య, తదితరలు పాల్గొన్నారు.

భగీరథ ట్యాంక్‌ల క్లోరినేషన్‌తో స్వచ్ఛమైన తాగునీరు

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

భగీరథ ట్యాంక్‌ల క్లోరినేషన్‌తో స్వచ్ఛమైన తాగునీరు లభిస్తుందని మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మిషన్ భగీరథ ట్యాంక్‌లను క్లోరినేషన్ ప్రక్రియ ద్వారా శుద్ధి చేశారు. ప్రతి రోజు నిర్వహించే క్లోరినేషన్ ప్రక్రియను ఏఈ వినయ్ కుమార్ పరిశీలించారు. పరిసరాల శుభ్రతలో తాగునీరు శుభ్రత కూడా ఒక భాగమని అన్నారు. తాగునీరు కలు షితం కాకుండా చూసుకోవాలని అన్నారు. తాగునీరు శుభ్రతతోనే ఆరోగ్యమని,శుభ్రమైన నీరు జీవనానికి కనీస అవసరంగా నిరంతరంగా అందేలా చూస్తున్నా మని సర్పంచ్ అన్నారు. తాగునీరు సరఫరాలో ఇ బ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని,భగీరథ నీరు రాని రోజుల్లో ప్రత్యామ్నాయంగా మోటర్ల ద్వారా గ్రా మంలో రక్షిత నీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. వృథా నీరు అరికట్టాలని, వాడుక లేకుండా ఉన్న నల్లా పైపులైన్ కలెక్షన్లను నోటీసులు ఇచ్చి మూసివేస్తు న్నామని అన్నారు. అనుమతి లేకుండా నల్లాలు బిగిస్తున్న



వారిపై అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని అన్నారు. అందరికీ సమానంగా తాగునీరు అందించాలన్నదే మిషన్ భగీరథ ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ గ్రామ కార్యద ర్శి సమ్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పంప్ ఆపరేటర్ కుతుబోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట గ్రామస్తులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మూరి రామిరెడ్డి ముందుకొచ్చారు. ఆయనకు చెందిన బోరు నీటిని ఇచ్చేందుకు గ్రామ పంచాయతీ అధికారులు అక్కడ నుండి గ్రామ పంచాయతీ వరకు పైపు లైన్ పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర శుక్రవారం బోరును ప్రారంభించారు. రాజుపేట గ్రామంలోని ముసలమ్మ వాగు కొంతకాలంగా ఎండి పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి గ్రామపంచాయతీ బోరుతో పా టు



గ్రామంలోని బోర్లు సైతం ఎండిపోయాయి. దీం తో గ్రామంలో తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మూరి రామిరెడ్డి ముందుకు రావ డం పట్ల పలు వురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు తుమ్మల ముఖర్జీ, వల్లెపల్లి శివయ్య, పోలిన హరిబాబు, పోట్రు సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, గంగెర్ల రాజారత్నం, గ్రామ పంచాయతీ సిబ్బంది గడ్డిపాటి మహేష్, కరకాపల్లి సత్యం పాల్గొన్నారు.

అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు

వ్యవసాయశాఖ అధికారి జై సింగ్, ఎస్ఐ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -తాడ్వాయి



డీలర్లు అనుమతి లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు లు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాల యంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావుతో కలిసి మండలంలోని విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు డీలర్లు తప్పక పాటించాల న్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలన్నారు. ప్రతి డీలర్ తప్పని సరిగా బిల్ బుక్స్, విత్తన మొలక శాతం రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహిం చాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా బిల్ ఇవ్వా లన్నారు. డీలర్లు స్వయంగా తమకు వచ్చిన విత్తనాలను లాట్ ప్రకారం మొలక కట్టి శాతం లెక్కించాలన్నారు. అందులో 80 నుండి 90 శాతం మొలకలు వచ్చి నవి మాత్రమే పరిగణలోకి తీసుకొని విక్రయించాలన్నారు. కొనుగోలు చేసే రైతు లకు తప్పనిసరిగా లాట్ నెంబర్‌తో సహా రసీదు ఇవ్వాలన్నారు. ఆయా రసీదును రైతులు తప్పకుండా జాగ్రత్త చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో మండల విత్తన డీలర్లు, ఏఈఓలు జిజే రవికుమార్, నవ్యశ్రీ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే విత్తనాలు విక్రయించాలి

మండల వ్యవసాయ అధికారి కె జితేందర్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలను విక్రయించే డీలర్లు ప్రభుత్వ నియమ నిబం ధనలకు అనుగుణంగా విత్తన విక్రయాలు నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి మరియు పసరా ఎస్ ఐ సిహెచ్ కరుణాకర్ రావు లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ , పోలీసు శాఖ ద్వారా విత్తన డీలర్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. డీలర్లకు తగు సలహాలు సూచనలు చేశారు. విత్తన డీలర్స్ తగు స్టాక్ నిల్వలు, రిజిష్టర్స్ విధిగా అప్డేట్ చేయాలన్నారు. లైసెన్స్ పొంది ఉన్న డీలర్స్ మాత్రమే రైతులకు విత్తనాలను వక్రయించాలన్నారు. ఇతర ప్రాంతాలనుండి లైసెన్స్ లేని విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే పోలీసులకు గానీ, ఎంఏఓకు గాని తెలియజేయాలన్నారు. రైతులకు ఇన్‌వాయిస్ బిల్స్ ఇవ్వాలని, విత్తనాలు వెరైటీ వారీగా ఎంఆర్‌పి ధరల వారీగా రైతులకు కనిపించే విధంగా స్టాక్ బోర్డ్ పెట్టాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిచి రైతుకు అధిక లాభాలు వచ్చేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్ గోపాల్ రెడ్డి, డి దాదా సింగ్, మండలం లోని విత్తన డీలర్లు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డీపీఓ ఆశాలత

నవతెలంగాణ-గణపురం



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్. గొల్లపల్లి. గణపురం. బసవరాజుపల్లి, తదితర గ్రామాలలో పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వీధిలో చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. రానున్న వర్షాకాలం లో దోమలు . ఈగల .వల్ల ప్రజలు అనారోగ్య పాలు అయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పక్క ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. ఇంచార్జ్ ఈవోపీఆర్డి హరిచంద్ర రెడ్డి. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

ఉపాధిహామీ పనుల పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ గ్రామీణ ఉపాది హామీలో భాగంగా గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉపాది ఏపీఓ గిరి హరీష్ సిబ్బందితో కలిసి కొయ్యూర్, పివినగర్ గ్రామాల్లో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను పర్యవేక్షణ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలు ముఖ్యంగా షిప్ గ్రేడింగ్, చెరువు పూడికతీత, ఖండింత కందకాలు, అడవుల్లో బంటాలు పనులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అమత్ సరోవర్‌లో భాగంగా కొత్తగా నిర్మాణం చేపట్టిన నీటి కుంటను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కూలీల హాజరును తనిఖీ నిర్వహించారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాది పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లు తున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతలు ప్రకారం పని చేయాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,ఉపాది సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

కేటీకే ఓసీ-త్రీ ప్రాజెక్ట్ ఆవరణలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-గణపురం



కేటికే ఓసి త్రీ ప్రాజెక్టులో శుక్రవారం అధికారులు కార్మికులు సూపర్వైజర్లు కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైట్ ఆఫీస్ చుట్టుపక్కల ప్రాంతాలు శుభ్రంగా క్లీన్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ ప్రతిరోజు మన చుట్టుపక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటా రని సూచించారు. ప్రజా జీవితంలో పరిసరాల పరిశుభ్రత అంతర్భాగమై ఉందని ప్రతి ఒక్కరూ పరిసరాలను చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెట్లను పెంచాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్. మేనేజర్ రాంబాబు, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి. ప్రాజెక్టు ఇంజనీర్ విశ్వనాథ్ . గ్రూప్ సర్వే ఆఫీసర్ జనార్ధన్ రెడ్డి, సర్వేర్ కుమారస్వామి. వర్క్ మైండ్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఫిట్ సెక్రటరీలు శ్రీరామచందర్, మురళి, కృష్ణ. కష్టారెడ్డి, కార్మికులు, అధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సూరారంలో డ్రైడే-ఫ్రైడే

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం సూరారంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీలను శుభ్రపరిచారు. ఇండ్లల్లో ఉన్న చెత్త గ్రామ పంచాయతీ చెత్త బండిలో వేయాలని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది సూచించారు. ఇంటి పరసరాలలో ఎలాంటి చెత్త చెదారం వేయకూడదన్నారు. ఇండ్లల్లో ఉన్న కుండలు, డ్రమ్ములు,గోళాలు ప్రతి వారంలో శుభ్ర పరచ్చాన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రత పాటిం చాలన్నారు. ఏదేని ఆరోగ్య సమస్యలు ఉంటే గ్రామం లోని ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. వారి సూచనలు పాటించాలన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ జగదీష్ ఖన్నా, మెడికల్ ఆఫీసర్ యండి మాషూక్ అలీ, హెల్త్ సూపర్వైజర్ కే సత్య నారయణ, హెల్త్ అసిస్టెంట్ జీ కనకదుర్గ. ఏఎన్ఎంలు ఎ శైలజ. శ్రీదేవి, ఆశాలు సారక్క పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎంపీపీ



నవతెలంగాణ- నెక్కొండ రూరల్

వైద్య, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ జటోత్ రమేష్ అన్నారు. మండలంలోని అలంకానిపేట పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం వైద్యాధికారి అరుణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించి పలుఅంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య,ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకొచ్చిందన్నారు. సిబ్బంది ప్రజల్లో మమేకమై సేవలందిస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. మారుమూల గ్రామాలు గిరిజన తండాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, సర్పంచ్‌లు మాదాసు అనంతలక్ష్మి రవి, మహబూబ్ పాషా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా నియామితులైన ఎర్రబెల్లి స్వర్ణ శుక్రవారం హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నాయకులు వరద రాజేశ్వర్‌రావు, మహ్మద్ ఆయుబ్, జన్ను రవి, గొల్లన రవి, మహమూద్ పాషా, యాట ప్రతాప్, సాబీర్, కొత్తపల్లి శ్రీను, రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

రెడ్యూస్,రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి నగర ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్‌అర్బన్ అఫైర్స్‌శాఖ స్వచ్ఛ సర్వేక్షన్-2023లో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షేహర్ పేరుతో ఈ నెల 20 న సందర్భంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) లో భాగంగా ఈ-వేస్ట్,ప్లాస్టిక్ వ్యర్థాలు, వాడిన పుస్త కాలు, వినియోగించిన దుస్తులు, వస్త్రాలు, పాత బూట్ల ను ప్రజలు స్వచ్ఛందంగా 66 డివిజన్లలో ఏర్పాటుచేసిన కేంద్రాలల్లో స్వచ్ఛందం గా అందజేసి పర్యావరణ హితానికి పాటుపడాలని మేయ ర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఇంచార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎస్ ఈ.ప్రవీణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి మున్సిపల్ అధికారులే కారణం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలోని కుక్కల దాడిలో మతి చెందిన బాలుడి మృతికి వరంగల్ మున్సిపల్ అధికారులే కారణమని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి ఆరోపించారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల్లో విచ్చలవిడిగా కుక్కలు సంచరిస్తున్న వాటిని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు. గతంలోఅనేకమందిని కుక్కలు కరిచిన దాడి చేసిన, నామమాత్రమైన చర్యలు తీసుకొని చేతులు దులుపుకున్నారని, ప్రతిఏటా కుక్కల నివారణ కోసం నిధులు వెచ్చిస్తున్న నీళ్లపాలే అవుతున్నాయన్నారు. కుక్కలతో చిన్నపిల్లలకు రక్షణ లేకుండా పోతుందని, అధికారుల నిర్లక్ష్యంతో కాజీపేటలో నిండు ప్రాణం బలైపోయిందన్నారు. బాలుడి కారణం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగినప్పుడే హడావిడి చేసే కంటే శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలోని విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలను అరికట్టాలని పిల్లలకు, ప్రజలకు రక్షణ కల్పించాలని తిరుపతి డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



నవతెలంగాణ-కమలాపూర్

వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకెపి సెంటర్‌లో వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐకెపి సెంటర్‌లో గత కొన్ని రోజులుగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకువస్తే అధికారుల నిర్లక్ష్యం వల్ల వరి ధాన్యం మార్కెట్ యార్డులో పేరుకుపోయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ఆందోళన చేస్తున్న రైతులను ఎస్ఐ సతీష్ శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మాట్ల రాజు, కొయ్యడ రాములు, పుల్ల కుమార్, కోడెపాక రవి, వైనాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కాజీపేట

రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం కాజీపేట జీఆర్పి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి 11.30 గంటలకు కంటే ముందు వడ్డేపల్లి చెరువు దగ్గరలో ఒక గుర్తు తెలియని మగవ్యక్తి ఎదోగుర్తుతెలియని రైలు బండి క్రింద పడి చనిపోయాడు. మృతదేహంవద్ద ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. మతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే కాజీపేట జిఆర్పి పోలీసులను సంప్రదించాలన్నారు.

దేశ భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

దేశ భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కాజీపేట డీజిల్ లోకోషెడ్ ఎడిఎంఈ భానుప్రకాష్ అన్నారు. భారతీయ రైల్వే సంవత్సర కాలం నిర్వహించ తలపెట్టినరెండోవ విడుత ఆజాదికాఅమృత్ మహోత్సవ్ లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సీనియర్ ఓఎస్ల అభిలాష్ ఆదేశాల మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో యూనిటి రన్ కార్యక్రమం రైల్వే రామకృష్ణ ప్రయిమరీ స్కూల్ నుండి ఎలక్ట్రికల్ లోకో షెడ్ కాలనీ వరకు శుక్రవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిజిల్ లోకో షెడ్ ఎడిఎంఈ భాను ప్రకాష్ హాజరై జండా ఊపి ప్రారంభించారు. అనంతరం భానుప్రకాష్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ లు మాట్లాడుతూ భారతదేశం లో నివసిస్తున్న ప్రతీ పౌరుడు దేశం పైన ప్రేమానురాగాలతో ఉండాలని, మతాలకు కులాలకు ప్రాంతీయతత్వం విడనాడి దేశభవిష్యత్తు కోసం అందరూ తోడ్పడాలన్నరు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రజలకోసం భారతీయ రైల్వే కార్మికులు రాత్రిబవల్లు సేవలు అందిస్తున్నారని రైల్వే కార్మికులు కుల మాతాలకు అతీతంగా పండుగలు నిర్వహిస్తారని, రైల్వే కార్మికుల ఐక్యతను ప్రతి ఒక్కరు అవలంబించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అనుమాలశ్రీనివాస్, కోండ్ర నర్సింగారావు, మూర్తి, సాయి రాజ్, తిరుపతి, ప్రవీణ్ కుమార్, సారంగపాణి, రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ధరావత్ రఘు, ప్రశాంత్, ప్రవీణ్, సుంచు ప్రశాంత్ కుమార్, మాధవరావు, రవికిరణ్, అరుణ్, తిరుపతి, సందీప్, అమర్ నాథ్, సమద్‌పాషా, హరి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలి

ట్రెంగా జిల్లా అధ్యక్షుడు కొండమల్ల రవి

నవతెలంగాణ-సుబేదారి

విఆర్ఏలను రెవెన్యూశాఖలోనే కొనసాగించాలని వరంగల్ జిల్లా ట్రెంగా అధ్యక్షుడు కొండమల్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్లో వీఆర్ ఏలను రెగ్యులర్ చేస్తూ వేరే శాఖలలో విలీనం చేస్తున్నట్లు వార్తలలో ప్రచురితమైన దాన్ని దృష్ట్యా మా సంఘం ట్రెంగా తరపున రెవెన్యూశాఖ లోనే కొనసాగించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శి కొండమల్ల రవి, నాలిక ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విఆర్ఏలు గ్రామాల్లో వారి సేవలు అవసరము వారిని రెవెన్యూ శాఖలోని కొనసాగించాలన్నారు.ప్రతి నెల ఉద్యోగులకు 1న వేతనాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న డీఎలు వెంటనే విడుదల చేయాలని, సరెండర్ లీ వు, ఇతర బిల్లులు ఈ కుబేర్ పెండింగ్లో ఉన్నవి వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆఫీస్ సబార్డినెట్, అటెండర్ నుంచి సీనియార్టీ ప్రకారము పదోన్నతి కల్పించిజూనియర్ సహాయకులుగా నియమించాలి. జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రంలోని సుమారు 200 మంది సీనియర్ సహాయకులుగా పదోన్నతి పొందుటకు అర్హులుగా ఉన్న వారిని జోనల్ అధికారులను నియమించి వారితో సీసీఎల్ ద్వారా గాని వెంటనే పదోన్నతి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామని అధ్యక్షుడు కొండమల్ల రవి, ప్రధాన కార్యదర్శి నాలిక ఆనంద్ కుమార్ కోరారు.

సుందరయ్య ఆశయ సాధనకు యువత ముందుకు సాగాలి

సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య







నవతెలంగాణ-మట్టెవాడ

సీపీఎం నేత పుచ్చలపెల్లి సుందరయ్య ఆశయ సాధనను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని కేంద్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన సుందరయ్య 38వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జి.నాగయ్య హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలతో యువత ముందుకెళ్లాలని కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించారని, ఆయన భూస్వామి కుటుంబం నుంచి వచ్చిన పేదలు రైతుల కోసం అనేక పోరాటాలు తెలంగాణ సాయుధ పోరాటాలు నిర్వహించారు. మొట్టమొదటగా వ్యవసాయ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కూలిరేట్లు కోసం పోరాటం నిర్వహించిన మహా నాయకుడు సుందరయ్య అన్నారు. తన యావదాస్తి మొత్తం కూడా పేదలకుఅంకితం చేసిన మహా నాయకుడు సుందరయ్య అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, రంగశాయిపేట ఏరియాకమిటీ సభ్యులు మాలోతు ప్రత్యుష, సాంబమూర్తి, గణేపాక ఓదెలు, లక్క రమేష్, రత్నం దాసు, జ్యోతి, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, కేవీపీఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీవోస్ కాలనీ : సీపీఎం జిల్లా కార్యాలయం హనుమకొండలో శుక్రవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి సీపీఎం సీనియర్ నాయకులు కల్లెపు వెంకటయ్య, బొట్ల చక్రపాణిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో 1936 లోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి అణిచివేత కు గురవుతున్న పేదలను ఒకవేదికపైకి తెచ్చి, కూలీరేట్ల పెంపుదలేకాక, కుల అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలు సాధించారన్నారు. ఆ రోజులలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేసి కుల వివక్షతపై తిరుగుబాటు చేశారన్నారు. ఆంధ్రలో అంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనేకాక, తెలంగాణలో నైజాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం'కు నాయకత్వం వహించారన్నారు. చదువురాని అనేకమందిని పోరాట నాయకులుగా తయారు తయారు చేశారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనేకాక భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టుకు కార్యదర్శిగా పని చేసి దేశంలో పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందన్నారు. భూసమస్య, ఉపాధి సమస్య, సాంఘిక సమస్యలు, ప్రాంతీయ విబేధాలు తదితర అన్ని సమస్యలకు పార్లమెంట్‌లోనేకాక శాసనసభలలో చర్చించి అమలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో లక్షలాది ఎకరాల భూపంపిణీ చేయడానికి ఈ పోరాటాలు దోహదపడ్డాయన్నారు.

ప్రజలే తన సంతానంగా భావించి కషి తన యావదాస్తిని పార్టీకి, పార్టీ పత్రికకు ఇచ్చేశారన్నారు గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా వేతనాలు పెంచుకోవడం, భూమిని కలిగి ఉండే విధంగా ఉద్యమాలు నిర్మించాలన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి భూ సమస్యను సష్టించాయని కార్పొరేట్లకు, ఫాం హౌజ్‌లకు వందలాది ఎకరాల భూములు సేకరిస్తు పేదలను భూముల నుండి తరిమివేస్తున్నారు ఎక్కడికి అక్కడ భూములు కొల్పోయిన ప్రజలు పెద్దఎత్తున ఉ ద్యమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఉద్యమాలపై ప్రభుత్వాలు నిర్బంధం సాగించినప్పటికీ సుందరయ్య స్ఫూర్తితో సాగిస్తున్న పోరాటాలు ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అదేస్ఫూర్తితో భవిష్యత్‌లో ఉద్యమాలు నిర్మించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మాడరాజు రమాదేవి, సాంబయ్య ఎల్లమ్మ, సాంబాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : కడదాకా ప్రజాసేవకై తన జీవితాన్ని అంకితమిచ్చిన కమ్యూనిస్ట్ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శుక్రవారం 31వ డివిజన్, మహాత్మా జ్యోతిరావు పూలే నగర్, ఎమ్మార్ భవన్‌లో సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర పోరాటమందు, కొదమ సింహమైగర్జించి, దక్షిణ భారతదేశంలోనా కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి, జీవితమంటే ఉద్యమం, ఉద్యమమే నీ ఉపిరి అన్న వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. ఎర్రజెండాకే వన్నెతెచ్చి, పీడిత జననేత సుందరయ్య అన్నారు. ఉన్నది పంచిపెట్టడమే తప్ప దోచుకోవడం, దాచుకోవడం తెలియని ఆదర్శ కమ్యూనిస్ట్ నాయకుడు ప్రజల మనిషి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి సమాజానికి అవసరం అన్నారు. ప్రతిఒక్కరికీ పని,తినడానికి తిండి, వేసుకోడానికి బట్ట, ఉండడానికి నీడ, విద్యా, వైద్యం గ్యారంటీగా అందించడం కోసం ఆయన పాటుపడ్డాడని అన్నారు.

కానీ ఇప్పటికి మనదేశంలో పని కోసం ఎదురుచూస్తున్నారని, తినడానికి తిండిలేక ఇబ్బందులు పడుతున్నారని, తల దాచుకోడానికి ఇండ్ల కోసం పోరాటాలు చేస్తున్నారని, విద్యా ఒక వ్యాపారంగా, వైద్యం ఉన్నమారాజులకే అన్నట్లు ఉందన్నారు. కాబట్టి ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వాటిని సాధించుకోవడం కోసం పాటుపడలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్‌మండల సభ్యులు దూడపాక రాజేందర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, శ్రావణి, పులక్క, స్వరూప, లలిత తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కృషిచేయాలి అని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మాదాసి యాకూబ్ అన్నా రు. సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆ యన చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల విముక్తి కోసం, సమ సమాజ మార్పు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.



దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించిన గొప్ప వ్యక్తిఅని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం, సామాజిక అణిచివేతపై తిరుగులేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నిరుపేదలైన పేదలకు భూ పంపిణీ చేసిన గొప్ప నాయకుడని చరిత్ర ఉన్నంత కాలం సుందరయ్య పేరు పేదల తలలో నాలుక లెక్క కొనియాడుతారని వారు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త కంకణబద్ధులై అంటిపెట్టుకొని అంకిత భావంతో ప్రజా సమస్యల ఎడల అంకుటిత దీక్షతో వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని వారు పేర్కొన్నారు. సుందరయ్య చూపిన మార్గంలో మనమందరం సమాజ మార్పు కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి జిల్లా రమేష్ నాయకులు చిన్నపెల్లి కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌సింగ్‌ని వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి



నవతెలంగాణ-సుబేదారి

భారత రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌సింగ్‌ని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతజాతీయ మహిళాసమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జాతీయ సమితి పిలుపుమేరకు భారతదేశానికి ఎన్నోపతాకాలను గెలిచి దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన రెజ్లర్‌లు తమపై లైంగిక వేధింపులు చేసిన జాతీయ క్రీడాశాఖ మంత్రి,బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తూ 120 రోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలియజేస్తున్న రెజ్లర్ల్‌లకు మద్దతుగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు సంతకాల సేకరించి శుక్రవారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తిలకు నేదునూరు జ్యోతి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీగా,మంత్రిగా దైవసాక్షిగా చట్ట ప్రకారంగా నిజాయితీగా సేవలుచేస్తానని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన బ్రిజ్‌భూషణ్ లైంగికఆరోపణలు ఎదుర్కొంటున్న రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు.గతంలోఆరోపణలు వచ్చినటువంటి మంత్రులు రాజీనామా చేశారని నిస్సిగ్గుగా కొనసాగడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్ట్ చేసి పోక్సో కేసును నమోదు చేయాలని దేశానికి మచ్చ తెచ్చిన మంత్రిని బీజేపీ బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బేటి బచావో భేటీపడావో అనేది నీటిమీది రాతలుగామారి మహిళల మీద హింస వేధింపులు నిత్య కృత్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుగుతుందని ప్రగల్భాలు పలుకుతున్న మోడీ వెంటనే తన మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు ఇప్పటికైనా కేంద్రం స్పందించని ఎడల దేశవ్యాప్తంగా ఐక్య మహిళా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా,రాజ్యాంగబద్ధంగా నడుచుకోవలసిన ప్రజా ప్రతినిధులే ఇలాంటి నేరాలకు పాల్పడడం క్షమించరానిదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమళ్ళ దీన, సహాయకార్యదర్శి రాజమణి, లక్ష్మి ,మణిగాల రజిత, అఖిల, ఉమా రజిత మంజుల నాగమణి ప్రమీల, అరుణ, మనిత, కోమల పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి అనుమతి తీసుకోకుంటే కూల్చివేత తప్పదు

ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన డీఎల్‌పీవో



నవతెలంగాణ-నర్సంపేట

అనుమతి తీసుకోకుంటే ఫంక్షన్ హాల్‌ను కూల్చేయాలని డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని రాములునాయక్ తండా పరిధిలోని నర్సంపేట-వరంగల్ రోడ్డులో అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్‌హాల్‌ను డీఎల్‌పీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ కాల్వ ఆక్రమణ, నిర్మాణ పనులను పరిశీలిచారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్‌ను ఎలా నిర్మిస్తున్నారని యజమాని డాక్టర్ రాజారాంపై డీఎల్‌పీవో ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండనే నిర్మాణం తుదివరకు వస్తుంటే మీరేం చేస్తున్నారని కార్యదర్శి శ్రవణికుమారిని మందలించారు. పంచాయతీరాజ్ చట్టప్రకారం ముందుగా నాలా పర్మిషన్, తగిన డాక్యుమెంట్‌ల ఆధారంగా గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకోవాలని తదుపరి డీటీసీపీ అనుమతి ఇచ్చినట్లయితే తీర్మాణం మేరకు నిర్మాణానికి అనుమతి ఇస్తామన్నారు. ఇవేమి లేకుండానే ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేయడం నిబంధనలను అతిక్రమించినట్లే అవుతుందన్నారు. పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కాల్వ ఆక్రమించి నిర్మాణం చేస్తున్నట్లు అభ్యంతరాలు ఉన్నాయని సెట్‌బ్యాక్ లేకుండా కట్టడాలకు అనుమతి ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు.

నిర్మాణదారుడు 15 రోజులు గడువు ఇవ్వాలని కోరగా అప్పటి వరకు పనులను నిలివేయాలని, నిర్ణీత గడువులోపు అనుమతి తీసుకోకుంటే కట్టడాలను కూల్చివేయాలనిపంచాయతీ కార్యదర్శి శ్రవణి కుమారిని ఆయన ఆదేశించారు.

జీడబ్ల్యుఎంసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్



నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ నగరానికి విచ్చేసిన మున్సిపల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌లకు గ్రేటర్ వరంగల్ మున్సి పల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది కార్మిక సంక్షేమ మహోత్సవ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్‌ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఔట్‌సోర్స్ కార్మికుల వేతనం రూ.26వేలు, ఉద్యోగుల రెగ్యులైజేషన్, స్వచ్ఛఆటో ఓనర్‌కమ్ డ్రైవర్ 163 మంది వీరే కాక అర్బన్ మలేరియా 90 మంది ఔట్‌సోర్స్ ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్‌టీయు హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయినిరవి, మున్సిపల్ అధ్యక్షులు నద్దునూరి రాజేష్ఖన్నా, డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పదాల రామ్మూర్తి, అర్బన్ మలేరియా 90 మంది అధ్యక్షుడు అల్వాల ఉమేందర్, మట్టెడ అనిల్, మేకల సమ్మయ్య, ఎలక్ట్రిషన్ రవితేజ, సురేందర్, పున్నం చందర్, మహేందర్, సాంబరాజు, శ్రీనివాస్, రామచందర్, మైదాన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-భీమదేవరపల్లి

సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనితరమేష్, జెడ్పీటీసీ వంగ రవి ఆధ్వర్యంలో 12 మంది లబ్దిదారులకు మూడు లక్షల 71 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మార్పాటి మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, యమవెంకట్‌రాములు మాడుగుల కొమురయ్య ఎంపీటీసీలు కొత్తకొండలలితనాగరాజు సాతూరి రమాదేవి, శనిగరపు సదానందం రచ్చ సంపత్ పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్ అభివృద్ధికి కృషి : దాస్యం

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి ఆదేశం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తామని, నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, నగరమేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌లు కాజీపేట జంక్షన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కాజీపేట జంక్షన్ విస్తరణ అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలన్నారు.స్మార్ట్ సిటీ పథకంలో కొనసాగుతున్న పనులు దాదాపుగా పూర్తయ్యాయని మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని, కాజీపేట ప్రాంత అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు తానాజీ,సంధ్యారాణి, బల్దియా, కూడా, ఇరిగేషన్, రెవెన్యూ, పబ్లిక్, హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేటలో మిషన్ భగీరథ నీరువృథా

పట్టింపు లేని అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రజలకు త్రాగునీరు అందించేందుకు వేల కోట్లతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం నిర్వీర్యం అవుతుందంటూ ఆత్మకూర్ మండలంలోని పలుగ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం మండలంలోని అక్కంపేట గ్రామంలో మిషన్ భగీరథ నీరు ట్యాంక్ నిండి రోడ్డు జలమయమై నీరు వధాగా పోతున్న దశ్యాన్ని 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. అధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్య ధోరణితో పట్టించుకోవడం లేదనిస్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నెలల తరబడి చుక్కనీరు రాలే : పెద్దబోయిన రవి, వార్డు సభ్యులు

12వ వార్డులో నెల రోజులవుతున్న మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని 1ఒకటవ వార్డు పరిస్థితి కూడా అలానే ఉందని అసలే ఎండల తీవ్రత ఎక్కువ ఉండడంతో వార్డుల ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని వార్డు సభ్యుడు పెద్దబోయిన రవి వాపోయారు.ప్రతి గ్రామసభ లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ నీటి సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించిన కార్యదర్శి సంపూర్ణ,సర్పంచ్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రజలకు త్రాగడానికి నీళ్లు రాకపోవడమేన తెలంగాణ అభివద్ధి అంటే అని ప్రశ్నించారు.ఇప్పటికైనా మండల,జిల్లా అధికారులు స్పందించి అధికారులపై చర్యలు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

పేద కుటుంబాలకు పెళ్లి భారం తగ్గింది



నవతెలంగాణ-కాశిబుగ్గ

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలకు పెండ్లి భారం తగ్గిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట రైతు వేదిక వద్ద వరంగల్ మండల పరిధిలో 3,14 డివిజన్లకు చెందిన 34 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 3, 14వ డివిజన్ల అభివద్ధికి రూ.400 కోట్లకు పైగా నిధులతో అభివద్ధి చేశానని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి మిగిలిన పనులు పూర్తి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు జన్నుషిభారాణిఅనిల్, తూర్పాటి సులోచన సారయ్య, సొసైటీ చైర్మన్ ఇట్యాల హరికష్ణ, డివిజన్ అధ్యక్షులు ముదుసు నరసింహ, నేరెళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా కిట్లను పంపిణీ చేసిన హుస్సేన్ నాయక్



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం గుండెంగ గ్రామం గన్యచ్రకుతండా యువకులకు శుక్రవారం క్రికెట్ కిట్‌లను బీజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్ అందజేశారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ క్రీడా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక పెరుగుదలకు ఉపయోగపడుతుందని, ఈ దేశ భవిష్యత్తు యువకుల చేతిలో ఉందని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని మంచి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, శ్రీను, బీజేవైఎం జిల్లా నాయకులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో తహశీల్దార్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని 57 మంది లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, జెడ్పీటీసీ ముద్దసాని. పద్మజ వెంకట్ రెడ్డి, డీసీసీ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ మోహన్ రెడ్డి, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు బిరెడ్డీజార్జ్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.





ఫర్టిలైజర్ షాప్‌ల తనిఖీలు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలం కేంద్రంలో పర్టిలైజర్ షాప్‌లను ఏఈఓ సంతోషితో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్‌లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వర్ష కాలం దగ్గర పడటంతో రైతులు వ్యవసాయ విత్తనాలు, ఎరువులు కోనుగోలు మొదలవ్వడంతో రైతులు నకిలీ విత్తనాలు కనుగోలు చేసి నష్ట పోకుండా ముందస్తు తనిఖీలు చెప్పట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలు (వెంకటేశ్వర, మారుతి), మన గ్రోమోర్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వర్ధన్నపేట సీఐ సదన్ కుమార్ శుక్రవారం ఆన్లైన్ బిల్స్, బిల్ బుక్, స్టాక్ రిజిష్టర్‌లు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, అధిక ధరలకు అమ్మిన చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై బి.శంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్




నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పనులు పరిధిలో మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశించారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలపై మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ పనులు వర్షాకాలంలో చేయడం వీలు కానందున వేసవిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కావున అక్కడక్కడ రోడ్డు పనుల వల్ల పైపులు పగిలిపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ప్రజలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకొస్తే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకుమున్సిపాలిటీ సిద్ధంగా ఉందన్నారు. అలాగే పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి సమస్య ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరు వాగు వద్ద కూడా మోటర్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పట్టణంలో పాడైపోయిన పాత పైపులైన్లు తొలగించి కొత్త పైపులైన్లను ఏర్పాటు చేస్తున్నామని ఇదివరకు ఉన్న 9000 నల్లా కనెక్షన్లను పెరుగుతున్న జనాభా దష్ట్యా 21000 కనెక్షన్లుగా మారుస్తున్నామని కావున ప్రజలు గమనించగలరని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

తరుగులేకుండా ధాన్యం మిల్లులో అన్‌లోడ్ చేయాలి

రైతు సంఘం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్



నవతెలంగాణ-మహబూబాబాద్

కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన ధాన్యాన్ని తరుగు లేకుండా రైస్ మిల్లుల్లో అన్లోడ్ చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు నల్ల సుధాకర్ కోరారు. శుక్రవారం మానుకోట మిల్లర్లు రైతుల ధాన్యం దించుకోవడంలేదని తరుగు పేరుతో కోత పెడుతున్నారని తెలియడంతో సుధాకర్ రైతులు, వ్యాపారులు, రైస్ మిల్లర్లతో మాట్లాడి బస్తాకు ఒక కిలో తరుగు లేకుండా దించుకోవడానికి ఒప్పించాడని, ధాన్యం కటింగ్ లేకుండా దించుకుంటామనిఅనడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల పిలుపుకు స్పందించి వచ్చిన సుధాకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మలేటి కోటయ్య, కోత్తూరు సి గ్రామ రైతులు మలిశెట్టి వేణు, నాంపల్లి మల్లయ్య, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు నిరోధించాలి

డీఎంఎహెచ్‌ఓ హరీష్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మాత మరణాలు జరగకుండా ప్రాథమిక స్థాయిలో గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.హరీష్ రాజ్ డాక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి సమావేశం కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మాత మరణాలు, బయ్యారం, కురవి, డోర్నకల్, తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాత మరణాలకు గల కారణాలను సమీక్ష చేయడం జరిగింది. మాత మరణాలు జరగకుండా ప్రాథమిక స్థాయిలో గుర్తించి, హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి, రక్తహీనత లేకుండా, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 12 వారాలలో గర్భిణీ స్త్రీగా నమోదు చేసుకోవాలని, మొదటి రెండు చెకప్‌లు ప్రాథమిక స్థాయి లోనూ, మూడు నాలుగు జిల్లా స్థాయిలో గర్భిణీ స్త్రీలు పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్యాధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ ఉమా గౌరీ, డాక్టర్ అంబరీష్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ, డాక్టర్ వీరన్న, డిప్యూటీ సివిల్ సర్జన్ గూడూర్ పిహెచ్‌సీ డాక్టర్ రాధిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్ రాధిక, డాక్టర్ సాగర్, డాక్టర్ మానస, డాక్టర్ విరాజిత, డాక్టర్ కనకదుర్గ, ఐసీ డిప్యూటీ డెమో కెవి రాజు, మహేందర్ రెడ్డి, డీపీఎం రుక్సద్దీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

నవతెలంగాణ-తొర్రూరు

24 గంటలు కోతలు లేని విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఒకవైపు ప్రభుత్వం చెబుతుంటే డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌లో మాత్రం విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే ఎండాకాలం ఉక్కపోతతో ఇబ్బంది పడుతుంటే విద్యుత్ కోత మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోతున్నారు. రోజులో 10 సార్లు సరఫరా పోతుందని, పోయినప్పుడల్లా గంటల తరబడి రావడంలేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్తు పై ఆధారపడి ఉన్న చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యుత్ అధికారులకు గానీ, సిబ్బందికి గాని ఫోన్ చేస్తే ఎత్తే పరిస్థితి లేదని. ఉన్నతాధికారులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాత సుందరయ్య వర్ధంతి











నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాత అని, నేటి సామాజిక ఉద్యమాలకు గొప్ప స్ఫూర్తి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుందరయ్య సంపన్న ఉన్నత కుటుంబంలో అట్టడుగు వర్గాల ప్రయోజనం కొరకు, పేద రైతాంగం కొరకు కృషిచేశారని కొనియాడారు.ఎర్రజెండా ఆధ్వర్యంలో తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగు లక్షల ఎకరాల భూమిని పేద రైతులకు పంచిన ఘనత సుందరయ్యదే అన్నారు. అట్టడుగు వర్గాల శ్రామికుల ప్రయోజనం కొరకు 1938 సంవత్సరంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని జాతీయ స్థాయిలో స్థాపించారని వారన్నారు. పార్లమెంట్ ప్రతిపక్ష నాయకునిగా సైకిల్ పైననే వెళ్లిన నాయకులు కామ్రేడ్ సుందరయ్య అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సోమసత్యం, పార్టీ సీనియర్ నాయకులు అశోక్ బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, ఒగ్గుల కొమురయ్య, నరేష్, లకావత్ దూదియ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య మాట్లాడుతూ మన దేశ కమ్యూనిస్టు ఉద్యమం ప్రసిద్ధి నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు అన్నారు. ప్రతి ఒక్కరు సుందరయ్య వారసత్వాన్ని కొనసాగించాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు కాట సుధాకర్, నల్ల తీగల శీను, తాటికాయల రేణుక, తాటికాయల అనిత, బంగారు చిరంజీవి, రాజు, కాట శీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం : దుడ్డేల రామ్మూర్తి మండల పార్టీ కార్యదర్శి

మహబూబాబాద్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి సుందరయ్య వారసత్వాన్ని కొనసాగించాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి కోరారు. శుక్రవారం మహబూబాబాద్ రూరల్ మండల పార్టీ సీపీఎం ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధి నేతల్లో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు అన్నారు. గ్రామ సీమల్లో వ్యవసాయ సమస్యల పట్ల ఆయన రూపొందించిన మార్క్ లిస్ట్ దక్పథం విప్లవత్మమైన పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో అమోఘమని రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కుర్ర మహేష్ మాట్లాడుతూపార్టీ విస్తరణ కోసం కార్యకర్తల కోసం అహర్నిశలు శ్రమించి సాయుధ రహిత పోరాటంలో ప్రజలకు చేరు అయ్యాడన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, చందా నరసింహారావు, నాగెల్లి సురేష్, పులి రాజేష్, మహేందర్, యాకూబ్, రామాచారి, గద్దల విజయ, నాగమణి ఎల్లమ్మ, మంగయ్య నాయక్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి : సీపీఎం జిల్లా నాయకులు ఆకుల రాజు పిలుపు

ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం కురవి మండల కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతి సభను నిర్వహించారు. నల్లపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో రాజు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సామాజిక అణిచివేతపై తిరుగులేని పోరాటం చేసిన మహనీయుడని తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నిరుపేదలైన పేదలకు భూపంపిణీ చేసిన గొప్ప నాయకుడని చరిత్ర ఉన్నంత కాలం సుందరయ్య పేరు పేదల తలలో నాలుక లెక్క కొనియాడుతారని వారు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త కంకణబద్ధులై అంటిపెట్టుకొని అంకిత భావంతో ప్రజా సమస్యల ఎడల అంకుఠిత దీక్షతో వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి మండల కార్యదర్శి మడేటి కోటయ్య పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జ్యోతిబాసు, కట్ల కృష్ణయ్య, గంధసిరి పద్మ వీరేందరు, వాసు, కళ్యాణి, వీరలక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్ట్ నేత సుందరయ్య : వ్యకాసా జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్

లింగాలఘనపురం : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని పటేల్‌గూడెం-నెల్లుట్ల గుడిసెవాసుల కాలనీలో సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేద ప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకొని పోరాటం కొనసాగిస్తారని వారి ఆశ సాధనకు పురంకితమైతామని ప్రతిన బూనారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక మతోన్మాద పాసిస్తూ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి పోరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చిరంజీవి, యాకయ్య, ఉప్పలయ్య, రేణుక, రాజేశ్వరి, సరిత, సుజాత, శ్రీను, రమేష్, రాజు, రవి, అంజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం తొర్రూరు మండల కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో అశోక్ మాట్లాడుతూ, పీడిత ప్రజల విముక్తి కోసం, సమ సమాజ మార్పు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. సుందరయ్య చూపిన మార్గంలో మనమందరం సమాజ మార్పుకోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, మర్శ సాంబయ్య, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు సుందరయ్య : వెంకన్న

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల

నిస్వార్థ ప్రజా సేవకుడుగా, తుది శ్వాస వరకు ఉత్తమ కమ్యూనిస్టుగా నిలిచిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాన్ని డోర్నకల్ మండల కేంద్రంలోని జైన్ భవనంలో శుక్రవారం దాసరి మల్లేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా నిజాయితీతో ప్రజల కోసం పాటుపడ్డారన్నారు. కాని నేటి రాజకీయాలలో బూర్జువా రాజకీయ పార్టీల నాయకులు స్వార్థంతో, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తూ వ్యాపార ప్రయోజనాలు పరిరక్షించుకుంటూ రాజకీయ అధికారాన్ని ప్రోత్సహిస్తూ వ్యాపార ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం,ఆదర్శ విలువలనుఈనాటి యువ తరానికి రాజకీయ నాయకులు ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముందుగా సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంగోతు వెంకన్న,జిల్లా కమిటీ సభ్యులు బి.అశోక్ కుమార్, మండల కార్యదర్శి యూ. శ్రీనివాస్, మండల నాయకులు బి. వెంకట రెడ్డి, వెంకట రాములు, శ్రీను, లక్ష్మయ్య, వీరస్వామి, గురవయ్య ప్రమీల,జ్యోతి, కేశవులు, వెంకన్న పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

బయ్యారం: సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మాధు పిలుపు నిచ్చారు. శుక్రవారం జగ్గుతండ గ్రామపంచాయతీ బుడగ జంగాల కాలనీలో స్థూప నిర్మాణ ప్రారంభోత్సవ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా జండా ఆవిష్కరణను సీనియర్ నాయకులు నిడుకొండ బిక్షం ఆవిష్కరించారు. అనంతరం నిడికొండ చంటి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ పీడీత ప్రజల విముక్తి కోసం సమ సమాజ మార్పు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని వారు కొనియాడారు. సుందరయ్య చూపిన మార్గంలో మనమందరం సమాజ మార్పు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తొడుసు యాదగిరి, వల్లాల వెంకన్న, జగ్గుతండ సర్పంచ్ బోడా రమేష్, నిడికొండ చిన్న మారయ్య, నిడికొండ కన్నయ్య, సిరిగిరి బుజ్జి బాబు, రేఖ ఉపేందర్, గంజాయి వెంకన్న పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి : గునిగంటి రాజన్న

నెల్లికుదురు: భారతదేశ ఉద్యమకారుడు పుచ్చపల్లి సుందరయ్య ఆశలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సీపీఎం జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో 38 వర్ధంతిని సీపీఎం పార్టీ మండల నాయకుడు పెరుమల్ల బాబు గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య భూస్వాములకు, పెత్తందారులకు ఎదురు తిరిగి పేదలకు భూమిని పంచిపెట్టారనిన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, ఎల్లయ్య వెంకన్న హనుమంతు రాము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సుందరయ్య జీవితం భావితరాలకు ఆదర్శం : మోకు కనుకా రెడ్డి

జనగామ : సీపీఎం ఉద్యమ నిర్మాత ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి









భావితరాలకు ఆదర్శం అని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కనకా రెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 17 ఏళ్ల వయసులోనే భారత స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని పాల్గొని ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర అనంతరం దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నిర్మించే దాంట్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడిగా తన వంతు పాత్రను దేశ ప్రజలు గర్వించే విధంగా నిర్వహించడం జరిగిందన్నారు. పార్లమెంట్లో ప్రజా సమస్యలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించే దాంట్లో సుందరయ్య పాత్ర చాలా కీలకమైంది అన్నారు. నేటి ప్రభుత్వాలు భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పుతూ రైతులను కూలీలుగా మారుస్తుందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం దీని ఫలితంగా రాబోయే కాలంలో దేశ ప్రజలకు ఆహారం దొరకని పరిస్థితి వస్తుందన్నారు. ఉన్న ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పరిస్థితుల్లో కమ్యూనిస్టుల నుంచి ఎన్నికైన ఎంపీలు ఎమ్మెల్యేలు మినహా బూర్జువ పార్టీల నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజా ప్రతినిధులు ప్రజల బాగోగులు పట్టించుకోకుండా అందిన కాడికిదోచుకొని దాచుకొని దేశాన్ని దివాలా తీస్తూ ప్రజలపై భారాలు వేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచ విజేందర్, ఉపేందర్, బోడ నరేందర్, భూక్య చందునాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్య వెంకట్, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, చీర రజిత, ఎండి గౌసియా, ఎర్ర రజిత, పొన్నాల ఉమ, ముసపట్ల జయ, అబ్రహంలింకన్, వెలిశెట్టి కృష్ణ, భూనాద్రి వెంకటేష్, ముష్పట్ల వెంకటేష్, భవాని, కర్ణకుమ్మగాని మనీ,కొలిపాక వెంకటలక్ష్మి, ఇనుముల జ్యోతి, ఎండి నాజియా, భాగ్య నాగమణి, సంతోష, యాదగిరి, రేణుక, కవిత, కస్తూరి పాల్గొన్నారు.

22న వీవోఏల కలెక్టరేట్ ముట్టడి









నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని తదితర నిరవధిక సమ్మె డిమాండ్లను నెరవేర్చకపోతే ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. ఐకేపీ వివోఎల సమ్మె శుక్రవారానికి 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద బతుకమ్మలు పేర్చి ఆట,పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ 33 రోజులుగా తీవ్రమైన ఎండల్లో సమ్మె జరుగుతున్నదని అనేక మంది ఆడపడుచులు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రభుత్వం స్పందించక పోవటం వల్లే సమ్మె మరింత ఉధృతం కాబోతుందని తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చె వరకు సమ్మె ఆగదని రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక సమ్మె పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెలో ఐకేపీ విఓఏ ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) నాయకులు సుధాకర్, కృష్ణవేణి, లలిత, రోజా, శోభ, కౌసల్య, రమేష్, కవిత, దివ్య, అనిత, అక్బర్, వీరన్న పాల్గొన్నారు.

గూడూరు: వీవోఏల సమ్మె శుక్రవారం నాటికి 33వ రోజుకు చేరింది. ఈ నిరసనలో భాగంగా బతుకమ్మను పేర్చి కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్నబాల పురుషోత్తం, మల్లేష్, శారద, పద్మ సునీత, శారద, బాలు, మౌనిక, సుజాతలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : గ్రామాలలో వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారిని తక్షణమే సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునీగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వీవోఎలా నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 33వ రోజు చేరుకున్న సందర్భంగా బతుకమ్మ పేర్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలను పట్టించుకోవడంలో ప్రభుత్వ ఎందుకు నిర్లక్ష్యంవహిస్తుందన్నారు. వీరితో వెట్టిచాకి చేయించుకోవడం న్యాయమైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సీఐటీయూ మండల మాజీ కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్, ఎల్లయ్య వీవోఏలా సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు, వివోఏలు ఇందిర, రేణుక, స్వప్న, యాకమ్మ, మంజుల, నసిహతుబేగం, రాము, శ్రీను, అశోక్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల : వివోఏలు ఎర్రటి ఎండలో నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకుండా వివోఏల సమ్మె పట్ల మొండివైఖరి అవలంభిస్తుందని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. వివోఏల సమ్మె శుక్రవారం 33వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ బతుకమ్మలు ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉమా, వినోద, వివోఏలు అనిత, లక్ష్మీ, వెంకటలక్ష్మీ ఉమా, పర్జానా, కల్పన, రజనీ,జ్యోతి,సరిత, స్వర్ణ,సునీత, చంద్రకళ, శ్రీను, సురేష్, వి జయ్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు : మాజీ ఎంపీ బలరాం నాయక్

నవతెలంగాణ-గూడూరు

ఐకెపి, సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని అట్టి విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని రైతులకు న్యాయం జరిగేంత వరకు రైతులకు అండగా ఉంటామని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో గూడూరులోని ఐకెపి సొసైటీ సెంటర్లు, పొనుగోడులోని సొసైటీ సెంటర్, అయోధ్యపురంలోని ఐకెపి సెంటర్‌లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలించి, నిర్వాహకులచే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరుగుతుందని వారు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అవతవకలు జరుగుతున్నాయని ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని, రైతులకు అండగా కాంగ్రెస్ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలనలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్, నాయక్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న



యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు చంద్రమౌళి, కన్నేబోయిన వెంకన్న, రాసమల్ల యాకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలి

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ నోడల్ అధికారి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వర్షపు నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించడం లాంటి చర్యలతో భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ నోడల్ అధికారి మాణిక్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో జలశక్తి మంత్రిత్వ శాఖ బృందం జిల్లాలో పర్యటించింది. జిల్లాలో నీటి వనరుల పెంపుదల ఆవశ్యకత కుంటలు చెరువులు చెక్ డ్యాములు, ప్రభుత్వ భవనాలలో వర్షపు నీటిని ఇంకుడు గుంతలకు మళ్లించడం, సామాజిక ఇంకుడు గుంతలు, అమత్ సర్వవర పథకం అమలు తీరును, నీటి ఆధారిత వ్యవసాయం, ఉద్యానవన, ఇరిగేషన్, వాటర్ మేనేజ్మెంట్ సిస్టంలను పరిశీలించారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంకు వచ్చిన బృందానికి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత విభాగాల జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, ఫారెస్టు, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించి నీటి పెంపుకు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సందర్భంగా మాణిక్ రాజు మాట్లాడుతూ జిల్లాలో వాటర్ సంబంధ వనరులను సమృద్ధి ఉపయోగించుకోవాలని గ్రౌండ్ వాటర్ పెంపొందించేందుకు రూపొందించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తద్వారా గ్రౌండ్ వాటర్ పెరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షపు నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించొచ్చన్నారు. అనంతరం అధికారులతో కలిసి బచ్చన్నపేట మండలం మాన్సాన్పల్లి ఖాసింపల్లి గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం అటవీ శాఖ ద్వారా చేపడుతున్న వాటర్ మేనేజ్మెంట్ సిస్టంలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట డిఆర్డిఏ పిడి రామిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ లత, అధికారులతో పాల్గొన్నారు.

మహా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా 20వ తారీకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సీత మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించే మహా రక్త దాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం రక్తదాన శిబిరానికి ఏర్పాటు చేసి వందల అయినట్లు రక్తానికి రెడ్ క్రాస్ సొసైటీకి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ చిర్ర యకాంతం గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ పటేల్, శతకోటి నరేష్ యాదవ్,తరుణ్ నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ చెరువులో పడి డ్రైవర్ మల్లెపాక కుమారస్వామి(45) అనే వ్యక్తి మతి చెందిన ఘటన కాజీపేట మండలం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేటలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి మడికొండ ఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం అమ్మవారి పేట గ్రామానికి చెందిన మల్లెపాక కుమారస్వామి అదే గ్రామానికి చెందిన ముప్పా రాజు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం రాజుకు చెందిన వ్యవసాయ భూమి వద్ద పనుల నిమిత్తం ట్రాక్టర్‌ను తీసుకొని కుమారస్వామి వెళుతున్న క్రమంలో అమ్మవారిపేట చెరువు కట్టపై ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి ఇంజన్‌తో సహా కుమారస్వామి చెరువులో పడి మునిగి పోయాడు. స్థానికులు గమనించి కుమారస్వామిని బయటకు తీయగా అప్పటికే అతను మతి చెందినట్లు తెలిపారు. మతుడికి ముగ్గురు కుమార్తెలు ఉండగా ఇద్దరికి వివాహాలు జరిగాయి. మతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు ఎర్రబెల్లి స్వర్ణకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ కు మండల పార్టీ తరుపున శనివారం సన్మానం చేయనున్న నేపథ్యం లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు,ఆయా గ్రామా ల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులకు, అనుబంధ సంఘాల అధ్యక్షులకు, ఎంపీటీసీలకు, ఉప సర్పంచ్ లకు, సొసైటీ డైరెక్టర్లకు, జిల్లా పార్టీ నాయకులు నేడు ఉదయం 9 గంటలకు హనుమకొండ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, వర్ధన్నపేట ప్రాంతానికి చెందిన ఎర్రబెల్లి స్వర్ణ కు సన్మానం చేసే కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు.

రైతులను మోసం చేస్తే పీడి యాక్ట్ కేసులు

పరకాల ఏసీపీ జె.శివరామయ్య



నవతెలంగాణ-శాయంపేట

రైతులు పండించిన వరి ధాన్యం, మక్కల కొనుగోళ్లలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను మోసం చేస్తే నిర్వాకులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని పరకాల ఏసీపీ జె. శివరామయ్య హెచ్చరించారు. మండలం లోని పెద్దకోడపాకలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏసిపి శివరామయ్య సందర్శించి తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రైతులను నష్టపరిచే విధంగా ధాన్యం తూకంలో తప్పులు గాని, ఎక్కువ తరుగు తీసినట్లు ఫిర్యాదు వస్తే వారిపై కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకుతాగునీరు, నీడ వసతి కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో పనిచేసే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి రైతుకు సహకరించా రని కోరారు. రైతులు తమ సమస్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ వాట్సాప్ నెం బర్ ద్వారా సమాచారాన్ని పంపవచ్చని రైతులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు పాల్గొన్నారు.

22న ధర్నా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ

కేజీబీవీ ,యుఆర్ఎస్లలో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి బేసిక్ పే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అందులో పని చేసే సిబ్బంది సమస్యలపై ఈ నెల 22న ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి ,పెండెం రాజు డిమాండ్ చేశారు. కేజీబీవీలలో కేర్ టేకర్ ను నియమించాలని ,నైట్ డ్యూటీ ల నుంచి మహిళా సిబ్బందిని మినహాయించాలని ,స్పెషల్ ఆఫీసర్ పోస్టులు ప్రిన్సిపల్ పోస్ట్ గా, పీజీసీఆర్టీలను జేఎల్సిగా, సిఆర్టి లను స్కూల్ అసిస్టెంట్లుగా పరిగణిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆయా పోస్టుల బేసిక్ పే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ , యు ఆర్ ఎస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయల చొప్పున ఇంక్రిమెంట్ పెంచాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న సోమవారం ఉదయం 10 గంటలకు ఏకశిలా పార్క్ ఎదుట నిర్వహించే ధర్నాకు కేజీబీవీ ,యుఆర్ఎస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కుక్కల దాడిపై నిర్ణయం తీసుకోవాలి

ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాజిపేటలో ఆరేళ్ల బాలుడిపై కుక్కల దాడి చేసి ప్రాణం తీయడం అంటే పూర్తిగా మేయర్ నిర్లక్ష్య వైఖరి కారణమని ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ ఆరోపించారు. నగరంలో వీధి కుక్కలు చెలరేగిపోతుంటే అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారన్నారు. హనుమకొండ సర్కిల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ మాట్లాడుతూ కేవలం మేయర్ నిర్లక్ష్యం కారణంగానే నగరంలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయని వెంటనే మేయర్‌ను బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు కుక్కల దాడులు పెరుగుతూ ప్రాణాలు కోల్పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుక్కల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే ఆర్‌పీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మహిళా నాయకురాలు స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు..అంతర్గత సీసీ రోడ్లు..

రూ.8.1 కోట్ల నిధులతో బీటీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే పెద్ది శంకుస్థాపన



నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చంద్రయ్యపల్లి నుంచి నారక్కపేట వరకు, రాంనగర్ నుంచి నారక్కపేట వరకు, కమ్మపెల్లి నుంచి చక్రం తండా, సీతారాం తండా, మాధన్నపేట నుంచి భోజ్యానాయక్ తండా వరకు నుంచిరూ.7.కోట్ల నిధులతో మంజూరైన బీటీ రోడ్ల పనులకు, ఇటికాలపెల్లిలో రూ.40లక్షలతో సీసీ రోడ్డు, ముత్తోజిపేటలో రూ.30లక్షలు, జీజీఆర్ పల్లి నుంచి గోబ్రియా తండా వరకు రూ.56 లక్షలు,గురిజాలలో రూ.కోటి20లక్షలతో సీసీ రోడ్లు, మహేశ్వరంలో రూ.కోటి 20లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల్లో హామీ మేరకు ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల విజయ, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ అజ్మీర వీరన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, సర్పంచ్‌లు గొడిశాల మమత సదానందం, మండల రవీందర్, గోలి శ్రీనివాస రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు ఇంజనీరు అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, దళిత జర్నలిస్టులకు దళిత బంధు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలపై బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతుందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పిన కేసీఆర్ నేటికీ అమలు చేయకపోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. ప్రశ్నిస్తే మీడియాపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనేదళిత జర్నలిస్టులకు దళితబంధు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలా లతో పాటు డబులుబెడ్ రూములు కేటాయించాలని డిమాండ్ చేశా రు. దళిత జర్నలిస్టులకు ఇచ్చిన హామీలైన దళిత బంధు, 300 గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ పథకంలో రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం

సీపీఎం కేంద్ర కమిటీ నాయకులు జి.నాగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతి పేదవాడికి కూడు గూడు దక్కడం కోసం ప్రజలకు నిత్యం తోడుగా ఉంటూ పోరాడే ఏకైక పార్టీ సీపీఎం అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. కరీమాబాద్ సీపీఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యదర్శి ముక్కెర రామస్వామి అధ్యక్షతన భట్టుపల్లి రోడ్‌లోని రాజీవ్ గహకల్ప ఫేజ్ -2 కాలనీకి గుడిసెలు వేసుకున్న పేదలకు నూతనంగా నామకరణంలో భాగంగా తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంనగర్ నామకరణం చేశారు. అనంతరం జి.నాగయ్య మాట్లాడుతూ వేలాది మంది పేదలు ఇళ్ల కిరాయిలు కట్టలేక చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక దుర్భరమైన జీవితాలు గడుపుతూ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వ భూములు వేసుకున్న పేదలకు 58 జీవో ప్రకారంగా పట్టాలు అందజేస్తామని ఖాళీ స్థలం ఉన్న పేదవాడికి రూ.5 లక్షలు అందిస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని కానీ ఆ హామీలు ఆచరణకు నోచుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలోతొక్కి మరోసారి పేదలను మోసం చేయాలని సంకుచిత బుద్ధితో పాలకవర్గాలు ఆలోచిస్తున్నాయన్నారు. ప్రజల పోరాటాలే హక్కులను సాధించుకుంటాయని, పోరాటాల ద్వారానే గుడిసెలు నిలబడతాయన్నారు. పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటాలను ఉధతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ గుడిసెవాసులు బ్రహ్మరథం పట్టి తెలంగాణ సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మలు బోనాలు నెత్తిన ఎత్తుకొని ఎర్రజెండాలు చేతబోని కోలాటాలతో వారికి ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గుడిసెల పోరాటంలో మహిళలదే కీలకంగా ఉంటుందన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు లైంగిక దాడులు జరుగుతున్నాయి వీటికి వ్యతిరేకంగా మహిళలు ముందుండి పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి మహిళలను చిన్నచూపు చూస్తున్న పరిస్థితి ఉంది కనీసం ఆడవాళ్లకు దేశంలో రక్షణ లేకుండా పోతుందన్నారు ఏ తిండి తినాలన్న ఈ బట్టకట్టాలన్న వారి ప్రమేయంతోనే నడవాలని కుచిత బుద్ధిని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇచ్చేంతవరకు మహిళలు కొంగుకు నడుముబిగించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలగంటి రత్నమాల, జిల్లా కమిటీ సభ్యులు ఎం సాగర్, ఏ యాదగిరి, బషీర్ అరుర్ కుమార్, గొర్ల కాపరుల సంఘం నాయకుడు మధుకర్, మల్లయ్య సిఐటియు నాయకులు గున్నాల ప్రభాకర్, ఎం ఉపేందర్, షాజియా ఐద్వా సంఘం నాయకురాలు దివ్య వాణి సరిత జుబేదా యాకుపాషా ఇస్మాయిల్ రాఘవరెడ్డి పి శ్రీను విజయ సరూప మాశుబి రహిమ పెంటయ్య కిరణ్ దస్తగిర్ రవీందర్ మల్లేశం రాజ్ కుమార్ మహబూబ్ హసీనా కాజా వలి సదానందం మురళి వెంకట్ తుమ్మ మహేష్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపెల్లి సుందరయ్య నేటి సమాజానికి స్ఫూర్తి

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవీరుడు, దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలప ల్లి సుందరయ్య నేటి సమాజానికి ఆదర్శకంగా స్ఫూర్తిగా నిలుస్తారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య 38వ వర్థంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు నిర్మాతల్లో ఒకరైన పుచ్చపల్లి సుందరయ్య కులవ్యవస్థపై నిరసించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నిరా డంబరుడిగా ఆదర్శ జీవితాన్ని గడిపాడాని కొనియాడారు. ఆయన అందించిన స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక, మతతత్వ విధానాలపై పోరాటాలను చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మ కొండ శ్రీధర్, నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్, ఎండీ.ఫరిధా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, గణిపాక ఇంద్ర, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య వర్థంతి

మండంలోని లక్నెపెల్లి, మహేశ్వరం, ఇటికాలపెల్లి, నాగుర్లపల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చపెల్లి సుందరయ్య 38వ వర్థంతిని నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి పూలమాల వేసి నివాళ్లర్పించి మాట్లాడారు. దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, వీరతెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాట రథ సారథి సుందరయ్య జీవితం ప్రజలకు అంకితమైందన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగించిన పోరాటంలో సుందరయ్య పాత్ర ప్రధానమైనదని కొనియాడారు. ఆయన నేటి సమాజానికి ఆదర్శమన్నారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కత్తి కట్టయ్య, రాజుల పాటి సూరయ్య, కమతం వెంకటేశ్వర్లు, పాతకాల బాబు, ఎండీ ఖతీఫ్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, వీరమల్ల బుచ్చిరెడ్డి, బుర్రి ఆంజనేయులు, ఎస్‌కే. అన్వర్, మహంకాళి శ్రీనివాస్, వైనాల మొగిళి, గోనె మల్లారెడ్డి, పెండ్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవవులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-హనుమకొండ

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు యావత్ యాదవ జాతిని అవమాన పర్చే విధంగా ఉన్నాయని యాదవులకు, బీసీ కులాలకు తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని లేకుంటే తగిన బుద్ధి చెబుతామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ లు అన్నారు. బుద్ధి, జ్ఞానం లేనివాడిలా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని యాదవులకు, బీసీ కులాలకు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండలోని బాలసముద్రం ఏకశిల పార్కు వద్ద నిర్వహించిన ఆత్మగౌరవ ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ.ప్రజాప్రతినిధిగా ఉన్న రేవంత్ రెడ్డి ఒళ్లు జాగ్రత్తగా ఉంచుకుని మాట్లాడాలని సూచించారు. అహంకారంతో వ్యవహరించే రాజకీయ నాయకులకు, పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఏ కులాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని అన్నారు. అన్ని కులాలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం ఉంటోందని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డికి యాదవులు బుద్ధి చెప్పాలి

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు యావత్ యాదవ జాతిని అవమానపర్చే విధంగా ఉన్నాయని, రేవంత్ రెడ్డికి యాదవులు కచ్చితంగా బుద్ధి చెబుతారని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఒక ఎంపీ గెలిచిన ప్రజాప్రతినిధి ఒక కులాన్ని కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. మే 24లోపు రేవంత్ రెడ్డి యాదవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో యాదవులు రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు సమాధి కడుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దున్నపోతుతో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను తొక్కించి రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

గొల్ల, కురుమ సంఘాల జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు గోపాలకులు, రాజ్య పాలకులన్న విషయం రేవంత్ రెడ్డి మరిచిపోవద్దని అన్నారు. యాదవ కాకతీయులు నాటి తెలంగాణను పాలించారని తెలియజేశారు. యాదవుల జోలికొస్తే రేవంత్ రెడ్డికి రాజకీయంగా ఎన్నికల్లో బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి యాదవులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో మే 25న కాంగ్రెస్ భవన్‌ను ముట్టడిస్తామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం చైర్మన్ రాజారాం యాదవ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఖబడ్దార్, నోరు, మాట జాగ్రత్త అని, అహంకారపూరిత మాటలు మానుకోవాలని గొల్ల, కురుమల సంఘం జేఏసీ కన్వినర్ కడారి అంజయ్య యాదవ్ అన్నారు.

దున్నపోతులు, పొట్టేళ్లతో గాంధీభవన్‌ను ముట్టడిస్తామని, పాల ఉత్పత్తి, వ్యవసాయంపై ఆధారపడిన కులం అంటే అంత చులకనా అని, రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు లోడంగి గోవర్ధన్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఒక్క మంత్రి శ్రీనివాస్‌ను అవమానించినట్లుగా కాకుండా సమస్త యాదవ జాతిని అవమానించేలా ఉన్నాయని, తక్షణమే యాదవ సమాజానికి క్షమాపణ చెప్పాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరబోయిన రాజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. యాదవులు ఉంటే తక్కువ భావన కలిగి ఉండడం తగదని, యాదవుల జోలికొస్తే రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి కడతామని అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లబోయిన కిశోర్ యాదవ్ అన్నారు. దున్నపోతులు కాయడం తెలుసు, దునియాను ఏలడం యాదవులకు తెలుసు, యాదవుల మనోభావాలను కించపరిచేలా ఎవరు వ్యాఖ్యలు చేసిన ఉపేక్షించేది లేదని అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు బనక సిద్ధిరాజ్ యాదవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, మామిండ్ల రాజు యాదవ్, బైరబోయిన దామోదర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కావటి కవితా యాదవ్, ఐనవోలు దేవస్థానం చైర్మన్ జయపాల్ యాదవ్, గొర్రెల, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొజ్జ రవీందర్ యాదవ్, రవి యాదవ్, రాహుల్ యాదవ్, కష్ణమూర్తి యాదవ్, ఆబోతు రాజు యాదవ్, జక్క మల్లయ్య, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్, అశోక్ యాదవ్, రాజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఎంపీవోకు వినతి



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నెక్కొండ మండలం భూక్య నరేష్ ఆధ్వర్యంలో ఎంపీవో పర్వీన ఖైసర్‌కి వినతిపత్రం అందించా రు. అనంతరం భూక్య నరేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం పనిచేస్తున్న సిబ్బంది పట్ల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండలంలోని బంజరపల్లి గ్రామపంచాయతీలో పదినెలలుపెద్ద కోర్పో పోల్ గ్రామపంచాయతీలో 11 నెలలు సూరిపల్లి పంచాయతీలలో ఐదు నెలలు వెంకట తండా పంచాయతీలోఐదు నెలలుగా వేతనాలు బకాయి పడ్డాయని ఇవి కాక జనవరి నుండి ఏప్రిల్ వరకు వివిధ పంచాయతీలలో వే తనాల చెల్లింపులు జరగడం లేదని.

పని మాత్రం నిత్యం చేస్తున్నామని పంచాయతీ సిబ్బంది మరి ఏమి తిని జీవించాలని ఇంత దుర్మార్గం ఎక్కడైనా ఉందా అని రాష్ట్రంలో అనేక ధర్నాల ఫలితంగా ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లించాలని నిబంధనలో ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకోక నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది చాలా దారుణమని వెంటనే పంచాయతీ సిబ్బందికి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుండి వేతనాలు తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని కోరగా ఎంపీ ఓ వెంటనే వేతనాలు చెల్లింపులు చేస్తామని తెలపడం జరిగిది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు. శివరాజు కష్ణ మాదారు హేమ రాకేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించండి

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

తనకూతురి వివాహ మహోత్సవానికి పరకాల నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హాజరుకావాలని పరకాల ఎమ్మెల్యే దంపతులు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో చల్లా దంపతులు తన కూతురి వివాహ మహోత్సవం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలను వేద పండితులు ఆరుట్ల కేశవా మూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలతరజినీకర్,జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనకతల్లా రవీందర్, దుంపలపెల్లి బుచ్చిరెడ్డి, వంగాల స్వాతి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సర్పంచ్లు సావురే కమల, మచ్చిక యాదగిరి గౌడ్, అర్షం బలరాం, మాదాసి అన్నపూర్ణ రాజు, రజిత రమేష్, ఎన్కతాళ్ళ విజయ హంసల్రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వరుణ్ గాంధీ, బయ్యా రమరాజు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డిని కలిసిన సాంబరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఏనుముల రేవంత్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఎర్రబోయిన సాంబరాజు శనివారం రేవంత్ రెడ్డి స్వగహంలో లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాంబరాజు యాదవ్ కు రేవంత్ రెడ్డి ట్యాబ్ ను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా సాంబరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నెక్కొండ

మండలం చిన్న కోర్పోల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, గాదే భద్రయ్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తొగరు వెంకన్న, దారావత్ శివరాం ,సొసైటీ డైరెక్టర్లు కొయ్యడ వెంకన్న తేజావత్ గోపీనాయక్ ,లావుడ్య యాకూబ్ ,సౌరపు శ్రీనివాస్ ,రెడ్డబోయిన కుమార్ స్వామి ,సీఈఓ మోడెం సురేష్, రైతులు అమగోతు సెవ్య నాయక్, కిషన్, శ్రీనివాస్, సంపత్, ధన్సింగ్‌నాయక్, భీమ నాయక్, సమ్మయ్య, అశోక్, అక్య నాయక్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని చల్ల దేవేందర్‌రెడ్డి తండ్రి చల్ల మల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ నానబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు, క్లస్టర్ ఇంచార్జ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కాజీపేటలో శుక్రవారం కుక్కల దాడిలో మరణించిన బాలుడి మృతి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కూరాకుల భారతి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నగరంలో ఇలాంటి సంఘటనలు చాలా జరిగినా అధికారులు,ప్రభుత్వం పట్టించుకోక పోవడం వారిపాలన అసమర్థతకు నిదర్శనం అని అన్నారు. ఇప్పటకైనా ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి ఆధ్వర్యంలో అందజేశారు. 12మంది లబ్దిదారులకు రూ3.71 లక్షలచెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి సర్పంచులు యమవెంకట్‌రాములు మాడుగుల కొమురయ్య ఎంపీటీసీలు కొత్తకొండ లలిత నాగరాజు,సాతూరి రమాదేవి,సదానందం, రచ్చ సంపత్ పాల్గొన్నారు.

నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

పాడైపోయిన వస్తువులలో నీటినిల్వలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని గ్రామసర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్, క్షేత్ర సదుపాయకర్తలు పల్నాటి రాంబాబు, కుక్కల కల్పన, పోతు సునీల్, తరాల తిరుపతి, ఈదుల హిమబిందు, రైతులు శంకర్రావు, రాజేందర్, సుధాకర్, బాపురావు, శ్రవణ్, రాజేందర్, రవిలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఎన్నికైన సందర్భంగా పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడిని హైదారాబాద్‌లోని తన నివాస గహములో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి, పూల బోకేను అందించారు. ఈ కార్యక్రమములో వరంగల్ మాజీ ఎంపీసిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ-వరద రాజేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, ఎస్సీసెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బందెల రాజ భద్రయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి రజినీకాంత్, అంకేశ్వరపు సురేందర్, మల్లం కుమార్ పాల్గొన్నారు.

దాస్యంను కలిసిన టీఎన్జీవోస్ యూనియన్

నవతెలంగాణ-హనుమకొండ

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవో నాయకులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను వారి దష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు షణిగరపు శ్యాంసుందర్, కత్తి రమేష్, భూక్యా రామునాయక్, సారంగపాణి, లక్ష్మీప్రసాద్, మోయిస్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మణరావు, బింగి సురేష్, రాజమౌళి, సలీం, శ్రీలత, పావని, యమునా, రజిత, రాజమణి, రాజేష్ కన్నాలు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు








నవతెలంగాణ-ఆత్మకూర్

రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అమ్మితే ఫర్టిలైజర్ షాప్ యజమానుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఆత్మకూరు సిఐ బండారి కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ సాయి ఆగ్రో ఏజన్సీని అక్షస్మీక తనిఖీ చేసారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడం తో రైతులు పత్తి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వస్తున్నారు. వారికీ అధిక దిగుబడులు వస్తాయని మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టినట్టు తెలిస్తే షాపులను మూసివేసి యజమానుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే జీఎస్టి బిల్లులను తీసుకోవాలని సూచించారు. పంట దిగుబడులు వచ్చేంత వరకు ఆ బిల్లులను జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని అన్నారు. మండలంలో ఎవరైనా నకిలి విత్తనాలు,పురుగుల మందులు అమ్మితే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు తెలిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాలని అన్నారు. వారి పేర్లను గోప్యాంగ ఉంచుతామని సిఐ బండారి కుమార్ తెలిపారు.

రాయపర్తి : ఫర్టిలైజర్ షాపుల్లో అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ బండారి రాజు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో, కొత్తూరు, పెర్కవేడు గ్రామాల్లోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ వేశారు. రికార్డులు, స్టాకు రిజిస్ట్రర్లను పరిశీలించి మాట్లాడారు. గైపో సైట్ గడ్డిరకం మందులు, హెపీ రకం పత్తివిత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేయిస్తామన్నారు. రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పత్తి, కందిసాగురైతులు ఏఓ, ఏఈఓల సలహాలను పాటించాలన్నారు. రైతులు ఖరీదు చేసిన ప్రతీ దానికి రసీదు ఇవ్వాలని దుకాణాదారులను ఆదేశించారు. విత్తనాల్లో ఎమైన పోరపాట్లు వస్తే తక్షణమే ప్రశ్నించేందుకు అవకాశాలు ఉంటాయని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో నకిలీ విత్తనాలు విక్రయించేందుకు వ్యాపారులు ఎక్కువగా గ్రామాల్లో పర్యటిస్తుంటారని వివరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఖరీఫ్ సీజన్‌లో ఇతర ప్రాంతాల నుండి వ్యాపారులు విత్తనాలు సరఫరా చేసి వాటికి సంబంధించిన డబ్బులు పంట చేతికి వచ్చిన తరువాత తీసుకుంటామని చెబుతుంటారు.. అలాంటి వారిమాటలు ఏ రైతు కూడా నమ్మవద్దని సూచించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేయడంతోపాటు ధరలు సైతం ఎక్కువగానే ఉంటాయని తెలిపారు. అలాంటి పరిస్థితులు నెలకొనకుండా రైతులు జాగ్రత్త పడి ప్రభుత్వ లైసెన్స్ కలిగిన షాపులో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే తమ దష్టికి తీసుకురావాలని అన్నారు. ఆయనతోపాటు ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళు సంపత్, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్,రవీందర్, ఉన్నారు.

వర్ధన్నపేట : రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు మాత్రమే విక్రయించాలని వర్ధన్నపేట సీఐ సదన్ కుమార్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపుల, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్, ఎస్సై రామారావు లు తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎరువులు పురుగుమందుల డీలర్లు తప్పనిసరిగా రైతులకు నాణ్యమైన ఖచ్చితమైన కంపెనీఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని, రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని అన్నారు. ఎరువుల ఈపాస్ స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని గొదాంలో ఉన్న నిల్వలను సరి చూసుకోవాలన్నారు. ఇట్టి విషయంలో తేడా ఉన్నచో తనిఖీల్లో భాగంగా లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

పురుగు మందుల లైసెన్స్ విషయంలో పిసిలు తప్పకుండా లైసెన్సులో పొందుపరచుకోవాలని తెలిపారు. స్టాక్‌లో వ్యత్యాసాలు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సదన్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడ కుండా నిబంధనలు ప్రకారం కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కల్పించకూడదని సూచించారు.

శాయంపేట : విత్తన విక్రయ దుకాణదారులు నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే పిడియాక్ట్ కేసునమోదు చేస్తామని పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.మండలపరిధి గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. విత్తనాల ప్యాకెట్లను, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విత్తన విక్రయ దుకాణాల్లోకాలంచెల్లిన విత్తనపు సంచులు రైతులకు విక్రయించిన, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు అమ్మినా పీడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల, పురుగుమందుల, విత్తనాల ధరల పట్టికను దుకాణం ముందు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, విత్తనాల షాపులను తనిఖీ చేసి రైతు కొన్న ప్రతి వస్తువుకు రశీదు తప్పనిసరి ఇవ్వాలని ఎస్సై నగేష్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల అనుసారం మండల కేంద్రంలోని పలు పురుగుమందుల, ఎరువుల, విత్తనాల షాపులను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఫర్టిలైజర్ షాపులలో కొన్న ప్రతి వస్తువుకు తప్పనిసరి రసీదు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు, మందులు విక్రయిస్తే సంబంధిత శాఖ ద్వారా షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. షాపులలో పురుగు మందులు, విత్తనాలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రైతులకు కల్పించే విధంగా సూచిక బోర్డులపై నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, షాపు యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

అంగడి రోడ్డులో అసాంఘీకం..





నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట నడి బొడ్డున అంగడి రోడ్డు అంసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారింది.. న్యూసెన్స్‌కు కేరాఫ్‌గా నిలించింది.. అడుగడుగునా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు.. కొందరు డబ్బుకు కక్కుర్తి పడి గంజాయి సిగిరేట్‌లను కూడా అమ్ముతున్నారు.. ఫలితంగా యువత మత్తుకు బానిసగా మారి పెడద్రోవ పడుతున్నారు.. ఈ వేసవి సెలవుల్లో ఈ అమ్మకాలు జోరందుకున్నాయి.. ఈ రోడ్డెంటా నడిచేవారు, ముఖ్యంగా మహిళలు భయోకింపితులౌతున్నారు.. రాత్రి వేలల్లో ఇంటికెళ్లాంటే అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి ఈ ప్రధాన రోడ్డులో 24/7 గా కిరాణం కొట్టుల్లో అమ్ముతున్నారు.. ఇటీవల అంగడి రోడ్డులో అర్ధరాత్రి కోడిగుడ్ల దుకాణంలో బెల్ట్ షాపు వద్ద మద్యం త్రాగి పక్కనే ఉన్న ఓ ఇంటి తలుపులు తట్టి ఓ మద్యం ప్రియుడు నానా బీభత్సం సృష్టించాడు. ఆ ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళ భయాంభ్రాంతులకు లోనై అరుపులు కేకలు వేసినా ఇటు వైపు చూసినానాధుడు లేకుండా పోయారని వాపోయింది. అంగడి రోడ్డులో చాలా వరకు గృహ సముదాలే ఎక్కువ రాత్రి వేళల్లోనే కాదు పట్ట పగలు తాగుబోతుల సంచారంతో మహిళలు గడప కాలు బయట్టాలంటే జంకుతున్న పరిస్థితి. ఇదే మార్గంలో పెద్ద కాల్వ కింద భాగంలో రియల్ ఎస్టేట్ వెంచర్‌లలో యువకులు గంజాయి సిగెరేట్‌లు త్రాగుతూ బీభత్సం సృష్టిస్తున్నారు.. వీరిని చూసిన పలువురు బెంబెలెత్తిపోతున్నారు. ఈరోడ్డు అంతా త్రాగుబోతుల అడ్డగా మారిందని మహిళలు చాపనార్థాలతో సరిపెట్టుకోవాల్సివస్తుంది.. కొన్నాళ్ల క్రితం పట్టణంలో ప్రశాంతకు కేరాఫ్‌గా నిలిచిన అంగడి రోడ్డు కాస్తా నేడు న్యూసెన్స్‌కు అడ్డాగా మారిందని మహిళలు తూర్పార పడుతున్నారు. అసాంఘీక కార్యకలాపాలను అరికట్టాల్సిన పోలీసుల ఇంటర్ స్పెక్టర్, రాత్రివేళల్లో పెట్రోలింగ్ వాహనాల సైరన్స్ మూగబోయిందనే కామెంట్స్ ఉన్నాయి.. ఇక ఎక్సైజ్ శాఖ తనిఖీలను ఏనాడో మరిం చిందనే విమర్శలు ఉన్నాయి..గంజాయి సిగిరేట్‌ల అమ్మకాలను నియంత్రించడమే మరిచారు. మద్యం అమ్మకాల బాటన పట్టి మారకద్రవ్యాల నియంత్రణ గాలికొదిలేశారు. గంజాయికి బానిసగా మారి యువకులు తమ చక్కటి భవిష్యత్‌ను నాశనం చేసుకోవడం పలువురిని ఆందోళనకు గురిచేస్తుంది. కొన్నాళ్ల క్రితం గంజాయి సిగెరేట్‌లు త్రాగుతున్న పలువురి యువకులను పోలీసులు పట్టుకొని కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారు.పెట్రోలింగ్ చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపడుతే తప్పా అమ్మకాలను నియంత్రించడం కష్టతరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని గంజాయి అమ్మకాలను, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను అరికట్టడానికి తగు చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

బాధితుడికి పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-మహదేవపూర్

రెండు రోజుల క్రితం కాళేశ్వరం కి చెందిన తిరుపతి రెడ్డికి చెందిన మొబైల్ అనుకోకుండా పోయింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు మొబైల్ ఆయూకి తెలుసుకుని శుక్రవారం స్వాధీనం చేసుకొని తిరిగి బాధితుడికి అప్పజెప్పారు.

మహారాష్ట్రలో ఖాతా తెరిచిన బీఆర్ఎస్



నవతెలంగాణ-మహదేవపూర్

మహారాష్ట్రలోని అంబేలోహల్ గ్రామంలో జరిగిన గ్రామ పంచాయితీ ఉప ఎన్నికల్లో 115 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి గఫూర్ పఠాన్ గెలిచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహదేవపూర్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అభయహస్తం అంతేనా ?

పథకం రద్దైన ఇవ్వని డబ్బులు

ఏళ్లుగా ఎదురు చూపులే

మండలంలో 2,615మంది లబ్ధిదారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అభయహస్తం పథకం నిధులపై నీలినీడలు కమ్ముకున్నాయి. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వృద్ధాప్య పెన్షన్‌తో సంబంధం లేకుండా అభయ హస్తం కింద పెన్షన్ అందించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సభ్యురాలు రోజుకు రూపాయి చొప్పున ఏడాదికి రూ.365 ప్రీమియం చెల్లించే విధంగా రూపకల్పన చేసింది. గతేడాది ఈ పథకాన్ని రద్దు చేస్తూ మహిళలకు రావాల్సిన డబ్బులు అందజేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఏడాది గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ పరిస్థితిలో తాము చెల్లించిన అభయహస్తం డబ్బులు తిరిగి ఇస్తారా లేదా.. ? అంటూ మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా 60,449మంది ఉండగా మల్హర్‌రావు మండల వ్యాప్తంగా ప్రస్తుతం 2,615మంది మహిళ సభ్యులు ఉన్నారని అధికారులు తేల్చారు. ఇందులో తాడిచెర్లలో 934, ఆన్‌సాన్‌పల్లిలో 98, రుద్రరంలో 224, మల్లారంలో 267, కొండంపేటలో 211, వళ్లెంకుంటలో 116, నాచారంలో 124, పెద్దతూండ్లలో 295, చిన్నతూం డ్లలో 256, ఎడ్లపల్లిలో 90మంది ఉన్నారు. గతంలో సభ్యులుగా చేరి 60 ఏళ్ళు నిండిన 182 లబ్ధిదారులకు నెలనెలా పెన్షన్ కూడా అందజేస్తున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం తరువాత నుంచి సభ్యుల నుంచి ప్రభుత్వం ప్రీమియం సొమ్మును వసూలు చేయలేదు.మహిళ సంఘాల సభ్యుల పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లకు, మరణానంతరం ఇచ్చే పరిహారం సొమ్మును కూడా నిలిపివేసింది. అభయ హస్తం పథకంలో పెన్షన్ పొందుతున్న వారిలో 65 సంవత్స రాలు నిండిన చాలా మందికి ఆసరా పెన్షన్ రూ.2.016 అందుతోంది. అభయహస్తం పెన్షన్ సొమ్మును 2018 ఏప్రిల్ నుంచి పూర్తిగా నిలిపివేశారు.

రద్దుతో పలు అనుమానాలు..

స్పష్టత ఇవ్వకుండానే అభయహస్తం పథకాన్ని రద్దు చేయడంపై అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ నిధులను తమకు తిరిగి చెల్లిస్తారా లేదాని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం రెండేళ్ల వరసగా ప్రీమియం కట్టించుకోనట్లైతే సభ్యురాలు ఖాతా రద్దవుతుంది.అయితే కొన్నేళ్లుగా ప్రభుత్వం ప్రీమియం కట్టించుకోవడం లేదు.ఇదే టైం లో వీరి నుంచి ఇంతకాలం సేకరించిన ప్రీమియం నిధుల పరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

పయోజనాలు ఇలా...

ఈ పథకంలో చేరేందుకు 18 ఏళ్ళ నుంచి 60 ఏళ్ల వయస్సు కలిగిన వారిని అర్హులుగా నిర్ణయించారు. పదేళ్ళపాటు చెల్లిస్తే 60 ఏళ్ళ వయసు నిండిన తరువాత నెలకు రూ.500 నుంచి రూ.2.200 వరకు పెన్షన్ అందించేలా ఏర్పాట్లు చేశారు.ఎవరైనా సభ్యులు చనిపోతే సహజ మరణానికి రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75వేలు చెల్లిస్తారు.దహన సంస్కారాలకు తక్షణ సహాయంగా రూ.5వేలు అందిస్తారు.స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండి బీమా ప్రీమియం చెల్లించిన వారి పిల్లలు (ఇద్దరికి) చదువుకుంటే ఉపకార వేతనాలు అందిస్తారు. 8,9,10 తరగతులతోపాటు ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు ఏడాదికి రూ. 1,200 చొప్పున ఉపకార వేతనాన్ని అందిస్తారు.దీంతో ప్రారంభంలో మహిళలు పథకంలో చేరేందుకు ఆసక్తి చూపారు.

లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ చేశాం

మండలంలోని అభయహస్తం వివరాలను సేకరించి వారి బ్యాంక్ ఖాతాలను ఆన్లైన్లో నమోదు చేశాము.డబ్బులు అందజేయడం అనేది ప్రభుత్వ పాలసీ ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదలైన వెంటనే వీరి ఖాతాల్లో జమవుతాయి.

-ఎంపీఎం కమల

బస్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రథమ్‌రెడ్డి



నవతెలంగాణ-మహదేవపూర్

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం నుంచి భూపాలపల్లి వరకు ఎక్స్ ప్రెస్ సర్వీస్ ప్రారంభించడం జరిగిందని భూపాలపల్లి డిపోమేనేజర్ ప్రథమ్‌రెడ్డితెలిపారు ఉదయం 6:30 నిముషాలకు కన్నాయిగూడెం మండల కేంద్రం నుంచి భూపాలప ల్లికి 11గంటలకు వెళ్లడం జరుగుతుంది. మళ్ళీ 11:30గంటలకు భూపాలపల్లి నుంచి బయలుదేరి 2:40గంటలకు కన్నాయిగూడెం చేరుకుంటుంది. మళ్ళీ 2:50గంటలకు నిముషాలకి కన్నాయిగూడెం నుంచి భూపాలపల్లి కి 6గంటలకు చేరుకోవడం జరుగుతుంది. మళ్ళీ భూపాలపల్లి నుంచి 6:25గంటలకు బయలుదేరి 9:30 కన్నాయిగూడెం చేరుకుంటుంది. రాత్రి కన్నాయిగూడెంలో హాల్టింగ్ చేయడం జరుగుతుందని. ఇట్టి బస్సు సదుపాయంను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. మారుమూల గ్రామలైన భూపాలపల్లి జిల్లాలోని సూరారం అంబటిపల్లి, పెద్దంపేట, పలిమేల మండలంలోని ముకునూరు, పంకెన, సర్వాయిపేట, దమ్మూరు, నీలంపల్లి, ముకునూరు, ములుగు జిల్లాలోని తుపాకులగూడెం, లక్ష్మి పురం, తదితర గ్రామాలను, రెండు జిల్లాల మధ్య ఈ బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చిన డిపో మేనేజర్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాల్లోకి ఎక్స్ ప్రెస్ బస్సు రావడం మొదటి సారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సౌకర్యం ద్వారా కన్నాయిగూడెం వెళ్ళడానికి సమయం చాలా తగ్గిందని, ఇంతకు ముందు వయా భూపాలపల్లి, ఘనపూర్ క్రాస్, జంగాలపల్లి గుండా ఏటూరు నాగారం వెళ్లి తర్వాత కన్నాయిగూడెం వెళ్ళేవాళ్ళమని, ఇప్పుడు ఆ బాధ తప్పిందని చెబుతున్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించొద్దని, ఆర్టీసీ సేవలను వినియోగించు కోవాలని అన్నారు.

జూన్ 4,5,6 తేదీలలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగొని రవి



నవతెలంగాణ - ములుగు

జూన్ 4,5,6 తేదీలలో నర్సంపేట లో జరుగుతున్న యంసిపిఐయు రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగొని రవి పిలుపునిచ్చారు.యంసిపిఐయు ములుగు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కామ్రేడ్ జంగిలి సుధాకర్ అధ్యక్షతన ములుగులో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీలు ప్రజలను చైతన్యం చేసి ప్రత్యామ్నాయం ప్రజల ముందు చూపాల్సిన వారు బూర్జువా పార్టీల కొమ్ము కాస్తూ నేడు ఏ పార్టీ రెండు సీట్లు ఇస్తే వారికి మద్దతు ఇవ్వటం ప్రజా విద్రోహ చర్య అని అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమం లో అనేక త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీలు సిద్ధాంతం రాద్ధాంతం లు చేసి ఉద్యమాలను చీల్చి నిజాయితీ నాయకత్వం ను కమ్యూనిస్టు ఉద్యమం నుంచి వేరు చేయడం మిగిలిన నాయకత్వం బూర్జువా పార్టీల తోకలు తొత్తులుగా మారి నిజాయితీగా పని చేసే కమ్యూనిస్టు పార్టీలను ఈ దోపిడీ వర్గాలు తో కలిసి దెబ్బ కొట్టేందుకు ఉద్యమాలకు ద్రోహం తలపెట్టిన వారే మేము పెద్ద పార్టీలం అని కొన్ని కమ్యూనిస్టు పార్టీలు ప్రజలకు అనేక రకాలుగా నష్టం చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా యంసిపిఐయు కార్యకర్తలు గ్రామ గ్రామంలో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాలని అన్నారు.కేంద్రంలోని బిజెపి పార్టీ అనుసరిస్తున్న మనువాద మతోన్మాద కార్పోరేట్ శక్తుల అనుకూల పాలన వలన బిజెపి ప్రభుత్వం పై న ప్రజా వ్యతిరేకత పెరుగుతోందని,తెలంగాణ రాష్ట్రం లో కూడా కేసిఆర్ పాలన అవినీతి అక్రమాల తో కేవలం కుటుంబ ప్రయోజనం కోసం చేసిన పాలన తప్ప తెలంగాణ ప్రజల అభివృద్ధి కి ఈ 10 సంవత్సరాల లో చేసిన అభివృద్ధి చాలా తక్కువని అన్నారు.రహదారుల సమస్య, రవాణా సౌకర్యాలు, నిరుద్యోగం, విద్య అందని ద్రాక్ష గా, వైద్యం అత్యంత ఖరీదైనదిగా మారింది అని ఎక్కడ మెజారిటీ ప్రజలకు, సామాన్యుల కొనుగోలు శక్తిని పెంచే విధానం కేసిఆర్ పాలనలో లేదని అన్నారు.బిజెపి, బిఆర్యస్,పాలన సామాన్యులకు దూరంగా మారిందని దీనికి వ్యతిరేకంగా యంసిపిఐయు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో యంసిపిఐయు ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, సహాయ కార్యదర్శి బొమ్మెడి రాజమోళి , జిల్లా నాయకులు సంగని రాజన్న,మాడిశెట్టి మల్లయ్య,రాస రాజన్న, మాదాసు ఆదిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

నకిలీ విత్తనాలు అమ్మితే

కఠిన చర్యలు తప్పవు

ఎడి శ్రీ పాల్,

ములుగు సిఐ రంజిత్ కుమార్



నవతెలంగాణ- ములుగు

లైసెన్స్ పొందిన డీలర్ల రైతులు విత్తనాలు కొనాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏడి శ్రీపాల్, ములుగు సిఐ మేకల రంజిత్ కుమార్ హెచ్చరించారు.ములుగు మండలంలోని విత్తన, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం రైతు వేదిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ శాఖ ఏడి శ్రీపాల్ మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల దగ్గర కొనుగోలు చేసి రషీద్ తీసుకోవాలి అన్నారు. ములుగు సీఐ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నకిలీ విత్తనా లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, పిడి ఆక్ట్ పెట్ట డం జరుగుతుందని అన్నారు. ఎస్సై పవన్ కుమార్, మం డల వ్యవసాయ అధికారి ఎం సంతోష్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆర్ఎం బి రఘు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే విత్తనాల గురించి డీలర్లకు వివరించారు.

పంపిణీకి జీలుగ విత్తనాలు సిద్ధం

మండల వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని తెలంగాణ సీడ్స్ గోడౌన్‌లో ఖరీఫ్ సీజన్‌కు సరిపడా పచ్చి రొట్ట సాగుకు అవసరమైన జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కే జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 కేజీల జీలుగు బస్తా పూర్తి ధర 2408/- రూపాయలు కాగా 65 శాతం సబ్సిడీ పోను 1565/- మిగతా 843/- రూపాయలు రైతులు చెల్లించి జీలుగా బస్తాను పొందవచ్చు అన్నారు. రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను అధికారులకు అందించి ఎనిమిది వందల నలభై మూడు రూపాయలు చెల్లించి బస్తాలు తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. వరి సాగు చేసే రైతులు తొలకరి ప్రారంభంలో పొలంలో పచ్చిరొట్ట సాగు చేసి నట్లయితే అధిక దిగుబడులను పొందవచ్చని అన్నారు.

భూసారం పెంపునకు పచ్చి రొట్ట

అందుబాటులో 230 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాబోవు వానాకాలం 2023 సీజన్ కు గాను రాయితీ పై జీలుగ విత్తనాలు 230 క్వింటాల్లు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం, అగ్రోస్ రైతు సేవ కేంద్రం కొయ్యూరులో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చి రొట్ట జీలుగ విత్తనాలు కిలోకు మొత్తం ధర రూ. 80.25, ప్రభుత్వ రాయితీ 52.16, రైతు వాట రూ. 28.09 ఉంటుందన్నారు. ఎకరానికి 12 కిలోల చొప్పున రెండున్నర ఎకరాలకు సరిపోతుందని చెప్పారు. వరి పంట మిరప పంట వేసే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రొట్ట విత్తనాలు తొలకరిలో దుక్కి దున్ని చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నుకుంటే భూమి సారవంతమై పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డ్ జిరాక్సీలతో మండల వ్యవసాయధికారి కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

శ్రీధర్‌బాబు స్వాగత కార్యక్రమం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 21వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఇంచార్జ్ గా వ్యవహరించి కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కోసం అహర్నిషలు కషి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చేలా కషి చేసి తిరిగి మంథని నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్,మహిళ,డిఎస్ ఆర్ యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

మండల కేంద్రంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి

ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గుగ్గిల్ల సురేష్ మాదిగ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వం 108 అంబులెన్స్ ను 24/7 అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిల్ల సురేష్ మాదిగ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో వైరల్ ఫీవర్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు మత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోగ గ్రస్తులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోని ఇక్కడ లేని సౌకర్యాల కొరకు ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రి, ములుగులోని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడం వల్ల అక్కడకు వెల్లడానికి మండల కేంద్రంలో 108 అంబులెన్స్ అందుబాటులో లేక ప్రైవేటు వాహనాలకు డబ్బులు చెల్లించలేక పేద ప్రజలు అల్లాడుతున్నారని ఫలితంగా ప్రాణాల మీదకు వచ్చి మత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్,రాజశేఖర రెడ్డి మఉక్యమంత్రిగా ఉండగా మండలానికి 108 అంబులెన్స్ 24/7 గంటలు మండల కేంద్రంలో అందుబాటులో ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితులు లేనందున మండల ప్రజలకు సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి మండల కేంద్రంలో 108 అంబెలెన్స్ అందుబాటులో ఉంచాలని సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.



కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న శాతవాహన యూనివర్సిటీ వీసీ మల్లేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లనుశుక్రవారం దర్శించుకున్న శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మల్లేష్ గారి కుటుంబ సభ్యులు వారిని రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ ధర్మకర్తలు అడప సమయ్య కామిడి రామ్ రెడ్డి స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించిన అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ కార్యక్రమంలోదేవస్థానం సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వాజేడు

ఇండస్ట్రియల్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ) వాజేడు లో 2023-24 విద్యాసంవత్సరానికి ఎన్సివిటి ప్యాట్రన్ కింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ పొనగంటి శేఖర్ ప్రకటనలో తెలిపారు.మొదటి విడత సీట్ల భర్తీ కి ఈ నెల 17నుండి జూన్ 10 వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పస్రా పంచాయతీలో రాజకీయ సమీకరణాలు

మారుతున్నాయ్...!



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని అతిపెద్ద పంచాయతీ పస్రా గ్రామపంచాయతీలో రాజకీయ సమీకరణాలు శర వేగంగా మారుతున్నాయి. పదివేల పైచిలుకు జనాభాతో సుమారు 7800 మంది ఓటర్లతో పస్రా పంచాయతీకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. పంచాయతీలో పట్టు నిలుపుకునేందుకు పలు రాజకీయ పార్టీలు తనదైన పంథాలో ముందుకు సాగుతున్నాయి. సీపీఐ(ఎం), బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రా బల్యం కోసం పావులు కదుపుతున్నాయి. గతంలో ఎన్నో పర్యా యములు పంచాయితీని ఏలిన సీపీఐఎం కోల్పోయిన స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకురావాలని పార్టీ నాయకత్వం అహర్నిశలు కషి చేస్తుంది. పార్టీ గేలుపే తమ లక్ష్యంగా ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేయించడం పోడు భూముల పట్టాలపై చేసిన పోరాటం కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ నాయకత్వం పసర కేంద్రంగా దష్టి కేంద్రీకరించింది. ఇప్పుడున్న గుడిసె పోరాటాలు ఈ పార్టీకి అత్యధికంగా కలిసి వచ్చే అవకాశాలు నిండుగా మెండుగా ఉన్నాయని రాజకీయ అనుభవజ్ఞులు తెలుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంటిపోరును ఎదుర్కొంటుంది. చాలా సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి పంచాయతీలో పాగా వేసింది.పంచాయతీ సర్పంచ్ దక్కినా ఈ స్థానం మూడు నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ఆ వెంటనే వచ్చిన ఎంపీటీసీ ఎన్నికల్లో మూడు ఎంపీటీసీ స్థానాలను బీఆర్ఎస్‌కు సమర్పించుకుంది. ఇక్కడే పార్టీ మైనస్ పాయింట్ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి మండలంలో కంచుకోటగా ఉన్న కోటకు బీటలు వారాయి. నాటి నుండి నేటి వరకు ఇంకా పార్టీ అంతర్గత కొమ్ములాటలతో కొనసాగుతోంది. నాలుగు సంవత్సరాలు దాటిన ఒకే పార్టీకి చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్ ఎడముఖం పెడముఖంగా పాలన సాగిస్తున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ సీటును సర్పంచ్ మూలకు వేయడంతో ఇప్పటి వరకు ఉపసర్పంచ్ ఆ సీట్ లో కూర్చోకపోవడం అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. సొంత సమస్యను పరిష్కరించుకోలేని వారు ప్రజా సమస్యలను ఏమి పరిష్కరిస్తారు అన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నాయకుల పనితీరు వల్లే నేను గ్రామం రెండు ముక్కలైందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలాంటి నిర్ణయం తీసుకొని పార్టీని ఎలా చక్కబెడతారు అని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

జోష్‌లో బీఆర్ఎస్

మూడు ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుని మంచి ఊపు మీద ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కూడా ఈసారి పంచాయతీ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తుంది. చిన్న చిన్న ఒడిదుడుకులు తప్ప పార్టీ నాయకులు ప్రస్తుతం ప్రశాంతంగానే ఉన్నారు. నూతన నాయకుల చేరికతో నూతన ఉత్సాహంతో ఉన్న బిజెపి కూడా ఈసారి ఎలాగైనా పంచాయతీని నెగ్గించుకోవాలని తాహ తహ లాడుతోంది. ఉనికిని చాటేందుకు నూతన నాయకత్వం కషితో పనిచేస్తుంది. ఇప్పటికే ఎన్నికల కోలాహలం మొదలైన వేళ ఏ పార్టీ ఏ మేరకు రాణిస్తుందో వేచి చూడాల్సిందేనని ఎన్ని రాజకీయ సమీకరణాలు మారన్నాయో ఆచితూచి స్పందించాలని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా...

అక్రమ పట్టాలు జారీ...!

లబోదిబోమంటున్న బాధితులు



నవతెలంగాణ-వాజేడు

రెవెన్యూ నూతన భూమి పట్టాల జారీలో రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు నెలవుగా మారిందని,"ంవెన్యూ అధికారులు ముడుపులకు దాసోహమై పనిచేస్తూ సాధారణ మధ్యతరగతి రైతులకు సవాలక్ష సాకులతో కాలయాపన చేస్తు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ అనేక మంది గిరిజనేతరులకు అక్రమ పట్టాలు జారి చేసినట్లు తెలుస్తున్నది. ఇందుకు వాజేడు మండలమే నిదర్శనం. వాజేడు మండలం కొరకల్ ధర్మారంలో 75, 105, 66, 66/అ /1, 66/అ /2, 66/అ /ఆ, 66/ఇ, 66/1, సర్వే నెంబర్లలో పది ఎకరాల బంజర్ భూమినీ 1936 లో గౌరారపు నర్సయ్య, రంగు బుచ్చయ్య ఇరువురు కలిసి చదును చేసుకొని జాయింట్‌గా వ్యవసాయం సాగించి ఇరువురి పేర్లపై జాయింట్ పట్టా చేసుకున్నారు. వారి తదనంతరం గౌరారపు నర్సయ్యకు వాటాకు చెందిన ఐదు ఎకరాల భూమిని అక్రమంగా రంగయ్య కుమారులు,కూతుర్ల పేర్లపై అధికారులు పట్టాలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమని భూమి పైకి రానివ్వకుండా అడ్డుపడుతూ చంపుతామని బెదిరిస్తూ ఉన్నట్లు బాధిత కుటుంబం తెలిపింది. రెవెన్యూ అధికారుల అక్రమ పట్టాల జారిపై విచారణ చేసి తమ కుటుంబ పోషణకు ఆధారమైన ఆధారమైన భూమినీ ఇతరులకు అక్రమ పట్టా జారీ చేసిన రెవెన్యూ అధికారులపై జిల్లా అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం : ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో సీతక్క మాట్లాడారు. రాజీవ్ గాంధీ అన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనే యువత 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూన్ 1 అన్నారు. ములుగు నియోజక వర్గ కోడ్ 1129 జూన్ 2న క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని 40 బహుమతులు పొందాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో ప్రియాంక గాంధీ సంచలనాత్మక యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకుని నిరుద్యోగ యువకులను మేలుకొల్పే దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నడుంబిగించాలన్నారు. తెలంగాణ వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయి మా బాధలు తీరుతాయని నమ్మిన యువతను కెసిఆర్ నట్టేట ముంచారని అన్నారు. కెసిఆర్ పాలనలో యువకులు ఉద్యోగాలు రాక ఉపాధి లేక తల్లి తండ్రులకు భారం అయి ఆత్మ హత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ అమలు చేస్తాం అని అన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పన,విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి, రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన చేపడతామన్నారు. ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ, గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నరు. పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతో పాటు, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు, బాసరలోని రాజీవ్ గాంధీ తరహాలో 4 నూతన ఐఐటి లను ఏర్పాటు చేసి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అమెరికాలోని ఐఎంజి అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం,పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్ లో 2 విద్యాలయాలను ఏర్పాటు చేస్తామన్నారు. యువ మహిళా సాధికారతే మా లక్ష్యం అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్, కుమార్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,ములుగు ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటీ శ్యామ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కృష్ణ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా,మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22 నుంచి 24 వరకు జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడలు

జిల్లా కలెక్టర్, డిఎస్ఏ చైర్మన్ ఎస్ కృష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ములుగు జిల్లాలో మండల స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసినవనీ, ఈనెల 22 నుండి24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఏటూరునాగారంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,డిఎస్ఏ చైర్మన్ కృష్ణ ఆదిత్య శుక్రవారం తెలిపారు. దీనిలో మండల స్థాయిలో విజేతలైన ఐదు ఈవెంట్లతో పాటు అదనంగా మరొక ఆరు ఈవెంట్లు నిర్వహించబడునని, ఈ అదనపు ఈవెంట్లకు క్రీడాకారులు నేరుగా రావాల్సి ఉంటుందన్నారు. అవి బాస్కెట్బాల్, బ్యాట్మెంటన్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్ (ఫుట్బాల్ ఉమెన్స్) కాబట్టి ములుగు జిల్లాలోని 15-36 సంవత్సరాల లోపు క్రీడాకారులు, విద్యార్థులు, ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని కోరారు. క్రీడల్లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, మెరిట్ సర్టిఫికెట్లు ఇవ్వబడునని,వీటిలో ఫస్ట్ ప్లేస్ లో గెలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడతారనీ కలెక్టర్ తెలిపారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పంచాయితీ అధికారి సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో జరుగుతున్న పారిశుధ్య పనులు శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో 30 రోజుల ప్రణాళిక తీరులో మరోమారు గ్రామాల పరిశుభ్రత కోసం ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా మురికి కాలువ పరిశుభ్ర పరచడం, పిచ్చి మొక్కల తొలగింపు, ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం, శిథిలావస్థలో ఉన్న ఇండ్ల తొలగింపు, విద్యుత్ సమస్యలు నివారించడంతో పాటుగా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా సాగుతున్న ఈ పనులకు గ్రామస్తులు కూడా సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, సిబ్బంది వినయ్, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ పై జీలుగ, జనుము విత్తనాలు : ఏఓ కుమార్ యాదవ్



నవతెలంగాణ-పెద్దవంగర

పొలాలను సారవంతం చేసేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేస్తుందని మండల వ్యవసాయాధికారి కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రసాయన ఎరువులు వేయడం వల్ల భూములు సారాన్ని కోల్పోతుందని, తద్వారా దిగుబడి తగ్గుతుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 65 శాతం సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేస్తుందని తెలిపారు. 30 కేజీల బస్తా రూ. 842 అని, విత్తనాలు కావాల్సిన వారు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్ పత్రాలతో ఏఈఓ లను కలవాలని చెప్పారు. జీలుగ విత్తనాలు పొలంలో సాగు చేసిన 40రోజులకు పొలం దున్ని వరిపంట సాగుచేస్తే మంచి దిగుబడి వస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కుమార్ యాదవ్ సూచించారు.

ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్

వేసవి తాపం నుండి రక్షించుకునేందుకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో వేసవి తాపం నుండి ట్రాఫిక్ సిబ్బంది రక్షణ పొందేందుకు ఎండ తీవ్రత నుండి కాపాడే సన్/కూలింగ్ గ్లాసెస్, నీరు చల్లదనం ఉంచే థర్మోస్ వాటర్ బాటిళ్ల, గొడుగులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది నిత్యం మండుటెండలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందన్నారు. తీవ్రమైన ఎండల్లో దుమ్ము, ధూళి లెక్కచేయకుండా విధులు నిర్వర్తించే వారికి వేసవి తాపం నుండి స్వీయ రక్షణ చాలా అవసరమని, ఎండకు డీహైడ్రేషన్ కాకుండా నీరు బాగా తాగాలని, వడ దెబ్బ వంటి ప్రమాదకర పరిస్థితులకులోను కాకుండా నిమ్మరసం, మజ్జిగ లాంటి ద్రవాలు సేవించాలని కోరారు. వేసవికాలంలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రవాణా సాఫీగా సాగుటలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదని, వేసవిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని, విధి నిర్వహణలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ భద్రునాయక్, తొర్రూరు ట్రాఫిక్ ఎస్ఐ రాంజీ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో విద్యార్థులకు విద్యాబోధన

ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు గోపీనాథ్



నవతెలంగాణ-గూడూరు

వేసవి సెలవుల్లో సైతం పాఠశాల విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తూ పాఠశాల ఉపాధ్యాయుడు గోపీనాథ్ అందరికీ ఆదర్శంగా నిలిచాడు. మండుటెండలను సైతం లెక్కచేయకుండామండలంలోని ఎంపీపీఎస్ పాటి మీదిగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ శుక్రవారం వృత్తి ధర్మాన్ని మర్చిపోకుండా పిల్లలకు విద్యా బోధన చేస్తున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తితో పాటు ఒక్కరు మారినాచాలు ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. పాఠశాల విద్యార్థులు నేర్చుకున్న విద్యను మర్చిపోకూడదనే ఉద్దేశంతో తన పాఠశాల ఉన్న ఊరికి వచ్చి ఊరి వెలుపల ఉన్న చింత చెట్టు కింద నీడలో విద్యార్థులను కూర్చోబెట్టుకుని బేసిక్స్ నేర్పిస్తున్నాడు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించి ఒక వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసుకుని పిల్లలకు ఎండాకాలంలో బయట తిరగకుండా ఉండడానికితగు సూచనలుఇస్తూ హెూం వర్క్ ఇస్తూ ఎప్పటికప్పుడు వాకాబు చేస్తూ ఉంటారు. దీంతో ఆ ఊరిలో ఉన్న తల్లిదండ్రులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛ భారత్ అవార్డు సాధించాలి

డిఈఏ మినిస్ట్రీస్ ఆఫ్ ఫైనాన్స్ మంచికరాజ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

వచ్చే క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛ భారత్ అవార్డుకి పోటీలో నిలిచి దేశానికి ఆదర్శంగా నెల్లుట్ల గ్రామాన్ని తీర్చి దిద్దాలని డిఈఏ మినిస్ట్రీస్ ఆఫ్ ఫైనాన్స్ మంచిక రాజ్ సూచించారు. శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఆకస్మిక తనిఖీ మంచిక రాజ్ చేశారు. మీరు గ్రామానికి చేస్తున్న అభివృద్ధి బాగుంది అని వచ్చే క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛ భారత్ అవార్డుకి పోటీలో నిలిచి దేశానికీ నెల్లుట్లను ముందు వరుసలో నిలబెట్టాలన్నారు. గ్రామలే పట్టు కొమ్మాలని నిరూపించాలని, బాగుంది అని కితబిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భూపాల్‌రెడ్డి, అడిషన్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌డీవో రాంరెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసీల అస్తిత్వ రక్షణ కై పోరాడుదాం

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కారుకొండ, కంబాలపల్లి, లక్ష్మీపురం గ్రామాలలో అఖిల భారత ఆదివాసి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశ జనాభాలో ఒక గణనీయమైన భాగంగా ఉన్నా దేశ జనాభాలో తొమ్మిది శాతంగా ఉన్న దాదాపు 11 కోట్ల మంది ఆదివాసులు ప్రకృతి ఒడిలో నివసిస్తు, అడవుల్లో కొండ కోనల్లో తరతరాలుగా తమ జీవనం కొనసాగిస్తున్నారని, కానీ ఇప్పుడు వారి అస్తిత్వమే ప్రమాదకర స్థితిని ఎదుర్కొంటుందని అన్నారు. తరతరాలుగా ఆర్థిక దోపిడికి, సామూహిక అణిచివేతకు, అభివృద్ధి నిరాకరణకు గురిచేసి తీవ్రమైన పేదరికానికి వెనుకబాటుకు గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆదివాసులందరూ ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే మే 21న విశాఖలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం(బీర్ సముండా హాల్) డాబా గార్డెన్స్‌లో జరుగు అఖిల భారత ఆదివాసి సదస్సులో అధిక సంఖ్యలో ఆదివాసులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొడుగు వెంకన్న, తురస వెంకన్న, ఈసం చంద్రకళ, చింతా లక్ష్మి, మోకాళ్ళ భాస్కర్, కుంజ పుల్లన్న, పడిగ సురేష్, రామ్మూర్తి, బచ్చలి మోహన్ రావు, పాయం రాములు, చిన్న స్వామి, పూణెం భాస్కర్, చింత రవి, చాపల లక్ష్మయ్య, ఈసం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లికి స్వదేశానుగమన స్వాగతం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ గుట్ట బుగులు వెంకన్న ఆలయ చైర్మన్, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి స్వదేశానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ మండల నాయకులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ శ్యాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లా నాయకులు వేల్పుల గట్టేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చలేని ఆత్మీయ సమ్మేళనాలు



నవతెలంగాణ-గార్ల

ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని బిఎస్‌పి మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు. స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వివిధ రాజకీయ పక్షాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటికొక ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు,గిరిజనులకు మూడు ఎకరాల భూములు, సాగుదారులకు హక్కు పత్రాలు, నిరుద్యోగ భృతి తదితర హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చు కుండ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మండలంలో ప్రధానమైన సమస్యగా ఉన్న రాంపురం చెక్ డ్యాం పై హైలెవల్ బ్రిడ్జి, అంజనా పురం లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు తదితర సమస్యలను ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియా పరిష్కరించి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తే బాగుండేదని అన్నారు.ఇకనైనా సియం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హమిలను నెరవేర్చక పోతే రానున్న ఎన్నికల లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు, బ్రిడ్జి సాధన సభ్యులు జడ సత్యనారాయణ, ఆడెపు వెంకటేశ్వర్లు, జగదీష్, బాదావత్ రవి, గుగులోత్ దేవా తదితరులు ఉన్నారు.

సూక అయిన వడ్లకు కోత పెడుతున్న మిల్లర్లు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత వారం రోజుల క్రితం వరుసగా అకాల వర్షాలు కురవడంతో రైతన్న ధాన్యం కల్లాల వద్దనే తడిసి మొలకెత్తింది. తడిసిన ధాన్యం కొంటాను అన్న ప్రభుత్వం ఊసే లేకుండా పోయింది. ఎక్కడా తడిసిన ధాన్యం కొన్న దాఖలాలు లేవు అంటున్నారు రైతులు. కాగా గత వారం రోజులుగా వరుసగా ఎండలు రావడంతో కల్లాల వద్ద ఆరబోసి ధాన్యం మ్యాచరు వచ్చే విధంగా ఎండబోస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం సరిగా వేసి పంపినప్పటికీ మిల్లర్లు బస్తా ఒకటికి కిలో, రెండు కిలోలు ఆ పైన కూడా కోతలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. బస్తా ఒక్కంటికి కిలో నుండి మూడు కిలోల వరకు కోతలు పెట్టిన సందర్భాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం ఎండ పోసి గాలికి పట్టినప్పటికీ ఈ విధంగా మిల్లర్లు కోత ఎందుకు పెడుతున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతులు ఎంత ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రావడంలేదని రైతులు అంటున్నారు. లారీ ఒక్కంటికి నాలుగు కింటాల నుంచి 5 కింటాల వరకు మిల్లర్లు కోత విధిస్తున్న పరిస్థితి నెలకొంటున్నదని గ్రామాల్లో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకుల మాటలు వాగ్దానాలకే సరిపోయినాయని ధాన్యం కోత విషయంలో ఎవరు స్పందించడం లేదని అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

తడిసిన బస్తాలని బస్తాకు మూడు కిలోలు కట్ చేశారు : వసుల రేణుక



మొదట్లో బస్తాలు తడిసినయని బస్తా ఒక్కంటికి మూడు కిలోల చొప్పున కట్ చేశారు. తర్వాత పోయిన లారీకి కూడ మ్యాచరు,తాలు పేరుతో కిలోన్నర చొప్పున కట్ చేశారు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేము మ్యాచరు సరిగానే చూసి తూకం వేస్తున్నాం.

బస్తాకు 2కిలోలు కట్ చేశారు : గోటుకు బాబు, రైతు, అయ్యంగారిపల్లె



బస్తా ఒక్కంటికి రెండు కిలోలు కట్ చేశారు. మిల్లర్లు మొ త్తం లారీకి 10 కింటాల్ల ధాన్యాన్ని కోత విధించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర లభిస్తుందని ఎండల్లో వానల్లో ఎన్ని వ్యాయ ప్రయాసలకు వచ్చి ధాన్యం కేంద్రాలకు తెచ్చిన లాభం లేకుండా పోతున్నది. ప్రభుత్వం కోత విధించకుండా మిల్లర్లపై చర్యలు తీసుకు కొనాలి.

131 బస్తాలకు ఐదు బస్తాలు కట్ చేశారు: పనికిర భాస్కర్, రైతు, గూడూరు



గూడూరు కొనుగోలు కేంద్రం వద్ద నేను 131 బస్తా తూ కం వేసి పంపిస్తే, ఐదు బస్తాలు కట్ చేశారు. దీనికంటే ప్రైవేట్ అమ్ముకుంటేనే లాభం అనిపిస్తుంది. మ్యాచరు వచ్చిన తర్వాత కూడా కట్ చేయడం సరైన విధానం కాదు.

బస్తకు కిలో కట్ చేశారు : బక్క నరసయ్య, రైతు, తిరుమలగిరి



పక్కా సుఖా ధాన్యం, గాలికి పట్టి మ్యాచరు వచ్చినప్పటికీ 131 బస్తాలకు కిలో చొప్పున కట్ చేశారు. మిల్లర్లు ధాన్యం కట్ చేస్తున్నప్పటికీ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పందించడం లేదు. ఈ విధానం వల్ల అన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టినట్లు చేస్తున్న ప్రభుత్వం అని ప్రజలు వాపోతున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు







నవతెలంగాణ-పాలకుర్తి

వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ ప్రమోషన్లు కల్పిస్తామని మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో సీఎం కేసీఆర్ తీర్మానం చేయడంతో శుక్రవారం వీఆర్ఏలు సీఎం కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ముందు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నర్సింగరావు, కోశాధి కారి కట్ల సుభాష్, దాసు, మహిళా అధ్యక్షురాలు రూ పాని బేబీ, రమేష్, యకయ్య, వినోద్, బాలకృష్ణ, శ్రీశైలం, నాగరాజు, సాగర్, అన్వేష్, రాములు పాల్గొన్నారు.

గూడూరు : అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర మంత్రి వర్గ క్యాబినేట్‌లో విఆర్ఏలకు క్రమబద్దీకరణ చేస్తామని ప్రకటించడంతో శుక్రవారం గూడూరు మండల విఆర్ఏ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేఖం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల జిల్లా కో -కన్వీనర్ దారావత్ జుంకిలాల్, మండల చైర్మన్ పడిగె శ్రీను, కో -చైర్మన్ దారావత్ రవి, అల్లాడి శ్రీను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెం. వెంకటకష్టరెడ్డి, సీనియర్ నాయకులు నూకల సురేందర్, వాంకుడోత్ కటార్ సింగ్, ఎడ్ల రమేష్, ఎదునూరి వెంకన్న, సంపత్ రావు, విఆర్ఏలు శివరాత్రి నాగలక్ష్మి, నాగరాజు, రాములు, విష్ణు,రాము, నరేష్, స్వరూప, సుహాసిని, రమేష్, లక్ష్మయ్య, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : తెలంగాణ కేబినేట్ వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. శుక్రవారం వీఆర్ఏల సంఘం మండల నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఎంకేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు తోట వేణు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్న నాగరాజు, జలగం సతీష్, రమణబోయిన రవి, నీరటి యాకయ్య, ముద్దరబోయిన అంజయ్య, చిలుకూరు వెంకన్న, చింతల బాలరాజు, సతీష్, చెరుకు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : జేఏసీ పిలుపులో భాగంగా జిల్లా చైర్మన్ బెజ్జం భరత్ కుమార్ ఆదేశానుసారం మండల చైర్మెన్ మాదరపు రమాదేవి ఆధ్వర్యంలో విఆర్ఏలను విద్యా అర్హతలను బట్టి తహసిల్దార్, ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంతో పాటు వారికి రెగ్యులర్ స్కేల్ వచ్చే విధంగా తెలంగాణ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి వీఆర్ఏలు హర్షిస్తూ కేసముద్రం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బుచ్చయ్య, స్వప్న, సరిత, శ్వేతా, విమల, చంద్రకళ, సమ్మయ్య, భాస్కర్, యుగేందర్, సారయ్య, నాగేందర్, మంగిలాల్, అఖిల్, చంద్రయ్య, వీరన్న, రాములు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: తమ కష్టాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్‌కు తమ అభివందనాలు తెలియజేసుకుంటున్నామని వీఆర్ఏల సంఘం అధ్యక్షులు చెన్నూరి రవి అన్నారు. వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడంతో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు అంతా కలిసి పాలాభిషేకం చేసి సెంటర్లో ఉన్న ప్రజలందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు దుగ్గం రవీందర్, సురేష్, సాంబయ్య, రవి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : వీఆర్ఏ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేం చేశారు. తమను గుర్తించి సీఎం కేసీఆర్ చేసిన తీరుపై సంతృప్తిగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, కోశాధికారి సాంబశివ, యాదేష్, రమ్యజ్యోతి, అభి, రాజు, వెంకట్రాజం, కనుకయ్య పోతరాజు, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఈ భూమి మాదే ... మాకు పట్టాలు ఇవ్వాలి...



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో నారంరెడ్డి పురుషోత్తమ రెడ్డి అతని కుటుంబ సభ్యులు గత 68 ఏళ్ల క్రితం మా తాతల తండ్రుల పేరు మీదఉన్న భూమిని కబ్జాల కాస్తులో ఉంచుకొని దళితులకు దక్కనీయకుండా చేస్తున్నారని ఈ భూమి మాదే ప్రభుత్వం మాకు పట్టాలు ఇవ్వాలని ఆ గ్రామానికి చెందిన దళితులు జినక ఏకస్వామి, జినక మల్లయ్య, జినక పరశురాములు, చంద్రయ్య, కిరణ్, వెంకన్నలు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం కొమ్ముగుంట రాళ్ల పక్కన ఉన్న మామిడి తోట వ్యవసాయ భూమిని స్వాధీన పరుచుకున్నారు. సర్వేనెంబర్ 23లో 8 ఎకరాల 4గంటల భూమి 1955 జినక ముత్తయ్య బదులు అనబత్తుల ముత్తయ్యగా పడిందనీ, ఆనాడు మా తాతలు తండ్రులు వారి వద్ద పాలేరుగా (జీతగాండ్లు) పని చేసి వెట్టి సాకిరి చేశారని పేర్కొన్నారు. వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకునీ వేలిముద్రలను తీసుకొని అట్టి భూమిని వారి పేర్లపై మార్చుకున్నారని వారు ఆరోపించారు. ఇటీవల కాలంలో మా అన్నదమ్ముల భూభాగాలనుపంచుకుందామని భూమి హద్దులు చూస్తుండగా ఇట్టి విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో భూస్వామి కంగుతిన్నారనీ వారు తెలిపారు. మాట్లాడుకుందాం అంటూ వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. పట్టా వారి పేరు మీద ఉండడంతో మాట్లాడుకోవటానికి రాకపోగా ఏం చేసుకుంటారో చేసుకో పో అంటూ మమ్ములను బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనబత్తుల ముత్తయ్య ఆలియస్ (జినక ముత్తయ్య)కుమారులు జినక బాలయ్య జినక ఇదయ్య, జినక వెంకయ్య, వారసులకు ఈ భూమి రావాలని వారు డిమాండ్ చేశారు. ఇన్నేళ్లపాటు మా భూమిని అక్రమంగా పట్టా చేసుకొని అనుభవించడమే కాకుండా మమ్ములను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి ఇటు భూమిపై సమగ్రమైన విచారణ జరపాలని అట్లాగే నారం రెడ్డి పురుషత్తురెడ్డి, తండ్రి సీతారరాంరెడ్డి, పేరు మీది ఉన్న పట్టాను రద్దు మా దళితుల పేరు మీద పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇంకా ఈ సమావేశంలో జినక సైదులు, బాబు, యాకన్నా, నరేష్, జినక శ్రీను, శీను, జినక వెంకన్న, నాగరాజు, బాబు తదితరులు ఉన్నారు.



ఎంపీ బ్రిజుభూషణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలి

ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-జనగామ

రెజ్లర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించిన బిజెపి ఎంపీబ్రిజుభూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రీ అహల్య ఎండి షబానా మాట్లాడారు. భారతదేశానికి బంగారు పతకాలు సాధించి పేరు ప్రతిష్టలు తెచ్చిన భారత మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన రెజ్లర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంపీ బ్రిజ్జు భూషణ్‌సింగ్‌ను బిజెపి ప్రభుత్వం రక్షించడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు నిరవధిక ధర్నా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం ప్రభుత్వానికి మహిళల పట్ల చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందన్నారు. నారీ శక్తి బేటి బచావో బేటి పడావో అనే మాటలు చెప్తే సరిపోదు అన్నారు. ఇప్పటికైనా మహిళా రెజ్లర్‌లను లైంగిక వేధింపులకు గురిచేసిన బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ సింగును పదవి నుండి తొలగించాలని, వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. లేకుంటే మహిళలే ప్రభుత్వానికి తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, కమిటీ సభ్యులు బి.అంజమ్మ సిహెచ్ శ్రీలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నకిలీ, నిషేధిత విత్తనాలు, మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ దురిశెట్టి రఘుచందర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. రికార్డులు, స్టాకు రిజిస్టర్లను పరిశీలించి మాట్లాడారు. నిషేధిత ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే ఉపేక్షించమన్నారు. రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విత్తనాల కొనుగోలులో రైతులు ఏవోల, ఏఈవోల సలహాలను పాటించాలన్నారు. రైతులు ఖరీదు చేసిన ప్రతీ దానికి రసీదు ఇవ్వాలని దుకాణాదారులను ఆదేశించారు. వీరితో పాటు సీఐ రాఘవేందర్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు ఫెర్టిలైజర్ దుకాణాలు సీజ్

కాలం చెల్లిన విత్తనాలు, ఎరువుల మందులు అమ్ముతున్న రెండుఫెర్టిలైజర్ షాపులపై కేసు నమోదు చేసినట్లుగా సీఐ ఆలే రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం చేసిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని తిరుమల ఫర్టిలైజర్స్, మమత ఆగ్రో కెమికల్స్ దుకాణాలలో కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం మేరకు, మండల ఇంచార్జీ వ్యవసాయ అధికారి దేవర దీప్తి, సిబ్బందితో తనిఖీ చేయగా తిరుమల ఫర్టిలైజర్స్‌లో కాలం చెల్లిన కూరగాయల విత్తనాలు, మమత ఆగ్రో కెమికల్స్‌లో వ్యవసాయానికి వాడే కాలం చెల్లిన పురుగుల మందు డబ్బాలు, రసాయన ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, దుకాణం యాజమానులైన మాదారపు ధనుంజయ్, కాసాని మమతలపై తదుపరి చర్యలకై మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి దేవర దీప్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రాఘవేందర్ తెలిపారు.

పాలకుర్తి : రైతులను మోసం చేసే విధంగా కల్తీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎరువుల దుకాణాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుకు సమాయత్తమవుతున్నారని, వర్షాలు పడగానే విత్తనాలను వెతుక్కోవడానికి ముందస్తుగానే విత్తనాలను తీసుకువెళ్తారని తెలిపారు. ఇదే అదనని భావించి రైతులను మోసం చేస్తూ కల్తీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి ఎరువుల దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. కాలం చెల్లిన విత్తనాలను నిల్వ ఉంచరాదని, రైతులను మోసం చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, రాజ్ కుమార్, సంపత్ పాల్గొన్నారు.

పెంచిన పత్తి విత్తనాల ధరలను తగ్గించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

వర్షాకాలం రైతులకు అవసరమైన పత్తి విత్తనాల ధరలను వెంటనే తగ్గిం చాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పత్తి విత్తనాల ధరలను తగ్గించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నరసయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం పై 10 కోట్ల రూపాయల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ సర్కార్ రైతులపై భారం కలిగిస్తూ విత్తన కంపెనీల లాభాల పంటను పండిస్తూ రైతులకు మొండి చేయి చూపడం అన్యాయం అన్నారు. పెరిగిన ఎరువులు పురుగుమందుల ధరలతో పాటు విత్తనాల ధరలు కూడా పెంచడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతు పరిస్థితి మారిందని చెప్పారు. రైతుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలపై కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, ఈక బిక్షం, సారయ్య, కంగాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన కందుకూరి శంకర్ చారి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని ఇచ్చి,అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వారి వెంట మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునవత్ రాధ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మసాడి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు, పాషా, శ్రీనివాస్, అమీర్, అభిషేక్ తదితరులు ఉన్నారు.

గొర్ల పంపిణీ యూనిట్లను నగదు రూపంలో అందజేయాలి

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గొర్ల యూనిట్ల పంపినని నగదు రూపంలో అందజేయాలని మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చిరా అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మొదటి విడుతలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 11,645 యూనిట్లు ఇవ్వడం జరిగింది. అనంతపురం నుంచి మహబూబాబాద్ వరకు గొర్రెలను తీసుకు వచ్చే క్రమంలో చాలా గొర్రెలు చనిపోవడం జరిగింది. గొర్రెలు కాపరులకు చాలా ఇబ్బంది ఏర్పడింది ఇప్పటి వరకు చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. ఈ విధంగా గొర్రెలను పంపిణీ చేయడం వల్ల కాపరులకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. మధ్యవర్తిత్వం వహించినటువంటి దళారులు మాత్రమే ఎక్కువ లబ్ధి చెందుతున్నారని కాబట్టి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండవ విడత గొర్రెల పంపిణీలో ఇంకా 12,109 మందికి ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేయవలసి ఉంది కానీ. ప్రభుత్వం సరైన తేదీని ఫిక్స్ చేయకుండా సమయాన్ని వృథా చేసుకుంటూ మా గొర్రెల కాపర్ల నుండి డిడిల రూపంలో 43,750 మందితో డబ్బును బలవంతంగా కట్టించారని కాబట్టి ఈ రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మా గొర్రెల కాపరులకు నగదు రూపంలో ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయలను ఒక యూనిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేదిన కలెక్టరేట్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమంలో గొర్రెల కాపరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : నవీన్

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్ సూచించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఉచిత కుట్టు శిక్షణ మహిళలను ప్రోత్సహించేందుకు నవీన్ తన సొంత ఖర్చులతో మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డిలతో కలిసి నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రతి మహిళ కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని పెంపొందించాలని లక్ష్యంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యూత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు గోడు పట్టని ఎమ్మెల్యే రాజయ్య..!

ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించిన బీజేపీ యువమోర్చా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడిసిన ఎవుసం ఏనాడు బాగుపడదని పదే పదే పలుకుతున్న స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, మండలంలో ధాన్యం కొనుగోలులో రైతులు పడుతున్న కష్టాలు, వారి గోడు పట్టదానీ బీజేపి యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పుంద్రు నవీన్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం యువ మోర్చా నాయకులంతా కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించి, అసమర్థ ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకునేసరికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుంతున్నారని, పేరుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అనేక సాకులతో రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, ఆవేదనతో రైతులు వరి ధాన్యం రోడ్డుపై పోసి నిప్పంటించి, నిరసనలు, తీవ్ర నైరాశ్యంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడే పరిస్థితులున్నా, రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కేవలం విందులు, డీజే పాటలతో, కోలాటాలతో, చిందులు చేస్తున్న రాజయ్య తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా మేల్కొని రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగాల కార్తీక్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, మండల అధ్యక్షులు నునావత్ రాజ్ కుమార్ నాయక్, జఫర్గడ్ మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల నాగేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడిని కలిసిన మున్నూరు కాపు నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) వద్దిరాజు రవిచంద్రతో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యను మున్నూరు కాపు సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సలహాదారు వీరమల్ల బాబురావు పటేల్, జిల్లా నాయకులు వీరమల్ల రాజు మాట్లాడుతూ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించామని తెలిపారు. మున్నూరు కాపుల సంక్షేమంతో పాటు మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఎంపీని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

తరగతికో ఉపాధ్యాయుడిని నియమించకుండా విద్యారంగ అభివృద్ధి జరగదు : డీటీఎఫ్

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి తరగతికో ఉపాధ్యాయున్ని నియమించకుండ పాఠశాల విద్యారంగాన్ని బాగుచేయలేమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి అభిప్రాయపడ్డారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హేతుబద్ధీకరణ పేరుతో 6 నుండి 12 తరగతుల పాఠ్యపుస్తకాల నుండి చరిత్ర, జీవ పరిణామ సిద్ధాంత మైన డార్వినిజం సైన్సు పాఠ్యాంశాలను తొలగించి సిలబసులో అబద్దాల చరిత్రను, అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను చొప్పించడం సమంజసం కాదన్నారు.అధ్యాపక జ్వాల సంపాదక వర్గ సభ్యురాలు కళావతి మాట్లాడుతూప్రభుత్వం బదిలీలు,పదోన్నతులకు ఉన్న చట్టపరమైన అడ్డంకులను తొలగించి ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులను కల్పించాలని, కెజిబివి, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.దివాకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య, యాదయ్య, శ్రీనివాసా చారి పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షునిగా కృష్ణమూర్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా అధ్యక్షులుగా నియోజక పరిధిలోని రఘునాథ పల్లి మండల కేంద్రానికి చెందిన చింతకింది కృష్ణమూర్తి నేతను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాడా రాజా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో కృష్ణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికుల సంక్షేమంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ నిరంతరం అందుబాటులో ఉంటానని,రానున్న రోజుల్లో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కలి, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చెల్లించాలని, ప్రతి కార్మికుడికి పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన నియమానికి సహకరించిన జాతీయ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని మల్లంపల్లి, వావిలాల, పాలకుర్తి, విస్నూరు, చెన్నూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, తహసిల్దార్ భూక్య పాల్‌సింగ్ నాయక్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ధృఢ సంకల్పంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులెవ్వరు మద్దతు దళారీలను ఆశ్రయించి మోసపోకూడదని సూచించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు 17% తేమ మించరాదని నాణ్యతతో కూడిన తాలులేని ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసహకార శాఖ పాడి మానిటరింగ్ ఆఫీసర్ గుగులోతు శంకర్ నాయక్, పాలకుర్తి సొసైటీ సీఈవో ఆర్.సత్యనారాయణ రెడ్డి, సొసైటీ సిబ్బంది పుష్కూరి మధు, రాసాల దయాకర్, వేల్పుల వేణు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి రగ్బీ క్రీడలకు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని చెన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో నేడు జనగాం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రగ్బీ క్రీడలకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొంతమల్ల గణేష్ శుక్రవారం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ16, 17, 18 సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్ విభాగంలో, 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు సీనియర్స్ విభాగంలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు హైదరాబాద్‌లో ఈ నెల 22 నుండి 24 వరకు జరిగే 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ సెవెన్స్ ఛాంపియన్ షిప్ 2023-24లో జిల్లా తరుపున ఆడనున్నారని, ఆసక్తి కలిగిన క్రీడాకారులు 7989934966, 9381250852, 9502824226 నెంబర్లను సంప్రదించగలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావుల కుమారస్వామి, సంయుక్త కార్య దర్శి బాలబోయిన సందీప్,ఉపాధ్యక్షులు మొగులగాని నరేష్, కోశాధికారి సాయి పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

మండల అభివృద్ధికి సహకరించాలి - ఎంపీపీ అంజయ్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్న సభలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తగా సంబంధిత అధికారులు సమాధానమిచ్చారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలు ఎందుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, విద్యుత్, తాగునీటి సమస్యలపై, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మొదలగు అంశాలపై ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు గ్రామ సమస్యలపై చొరవ చూపాలని, గ్రామాల్లో వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని కోరారు. ప్రజా సమస్యలపై తాము ఎన్నిసార్లు ప్రశ్నించినా అధికారులు సమాధానమే చెబుతున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి పనుల పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, మొక్కుబడి గా విధులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖలకు సంబంధించి చర్చలు, సమస్యల పరిష్కారంపై అంతంతమాత్రంగానే చర్చలు సాగాయి. కార్యక్రమంలో తహసిల్దార్ నాగేంద్రప్రసాద్,ఎంపీఓ గౌస్, పశు శాఖ అధికారి వెంకన్న నాయక్, ఏపీఎం ఉపేందర్,ఏపీవో పార్థసారథి, పలు విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఇల్లందు ఏఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి, బహుమతిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, గార్ల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ వల్లపుదాసు వెంకటేశ్వర్లు, బయ్యారం సోషల్ మీడియా ప్రతినిధి దార రఘుపతి, మండల నాయకులు చెరుకుపల్లి రవి, ఇర్పా రామారావు, బైగళ్ల వీరబాబు, తొట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే నా బలం నియోజకవర్గ ప్రజలే నా బలగం , కార్యకర్తలే నా ప్రాణం సీఎం కేసీఆర్ ఆశీస్సులే నాకు అండ కేటీఆర్ నాకు ధైర్యం మన పార్టీని కన్నతల్లిలా చూసుకోవాలి. మనమంతా సీఎం కేసీఆర్‌కి బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ప్రతిపక్షాలకుట్రలను తిప్పి కొడుతూ మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు అకుంఠితా దీక్షతో నిరంతరం కష్టపడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం మండలం నెల్లుట్లలోని జనగామ రోడ్డులో గల భ్రమరాంబ కన్వెన్షన్ నందు మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించబడిన బిఆర్ఎస్ పార్టీ మండల క్లస్టర్-2(కళ్లెం క్లస్టర్) ఆత్మీయ సమావేశంనకు ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే డా.రాజయ్య సతీమణి తాటికొండ భారతి(ఫాతిమా మేరీ) హాజరయ్యారు. ఆత్మీయ సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే డా.రాజయ్య సీఎం కేసీఆర్ సందేశాన్ని ఆత్మీయ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రాజయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు, కార్యకర్తల కష్ట సుఖాలు తేలుసుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో తెలంగాణ తరహా పథకాలేవని బిజెపి నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశ్నించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో చేయని అభివృద్ధి తెలంగాణలో చేస్తామని బిజెపి నాయకులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. కావున బిజెపి నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు.ప్రజల నుండి ఆత్మీయ సమ్మేళనాలనుకు వస్తున్న స్పందనను చూసి ప్రతిపక్షాలకు పాలుపోవడం లేదన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బారాస ప్రభంజనానికి బిజెపి, కాంగ్రెస్ కొట్టుకుపోయే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసి గుడి వంశీధర్ రెడ్డి, మండల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇతర నామినేటెడ్ పదవులలో ఉన్న వారు ముఖ్య నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్స్, మండల కోఆర్డినేటర్స్, మహిళ నాయకులు, గ్రామాశాఖల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై స్పందించిన అధికారులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ ధాన్యంగింజ కొనుగోలు జరుగుతుందని రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతు కామల్ల వెంకటయ్య తన ధాన్యం కొనుగోలు చేస్తలేరని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా పక్కన గల రైతులు అడ్డుకున్నారు. ఈ మేరకు స్పందించిన జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ఆ విషయమై ఏపీఎం, ఏఈఓ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొంత రంగు మారిందని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లేని కారణంగా ఆలస్యం అయ్యిందని, మరోమారు తాలు, గడ్డి పోయే విధంగా శుభ్రపరిచిన వెంటనే కొనుగోలు చేయాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. అలాగే చిల్పూర్, స్థానిక రైస్ మిల్లులను తనిఖీలు చేసి,పరిశీలించి, కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లతో మాట్లాడుతూ రైతులను ఇబ్బందులను గురి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, ఏపీఎం కవిత, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.

8 ఏళ్లలో పైసా రుణం ఇవ్వలేదు : శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

గడిచిన 8 ఏళ్ల కాలంలో బీసీలకు నయా పైసలు రుణం ఇవ్వలేదన కానీ ఇప్పుడు చేతి వృత్తులకు లక్ష రూపాయలు ఇస్తామంటున్నారు అని శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని ఎద్దేవాచేశారు. బీసీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూస్థానిక పూలే జంక్షన్లోని పూలే విగ్రహం ముందు శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అన్ని రకాలుగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన ఐదేళ్లుగా బీసీలకు ఋణాలు మంజూరీ చెయ్యడంలో మొండిచేయి చూపిన ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన అరకొర నిధులను సైతం బీసీలకు ఖర్చుచేయకపోవడం దారుణమన్నారు. జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు రెండు లక్షల రాష్ట్ర వార్షిక బడ్జెట్లో అయిదారువేలకోట్ల ముష్ఠి వేస్తున్నారన్నారు. ఆ నిధులు కూడా ఏమవుతున్నాయో తెలియడంలేదన్నారు. బీసీల్లో ఉన్న ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ క్రిమిలేయర్ విధానం తెచ్చిన ప్రభుత్వం ఇప్పుడు చేతివత్తుల వారికి లక్షరూపాయలంటూ కొత్త రాగం అందుకుందని అన్నారు. దళితబందు తరహాలో బీసీ బంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మోచేతికి బెల్లం పెట్టి నాకించిన చందంగా ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు ఇచ్చి బీసీలను బిచ్చగాళ్ళను చేస్తోందన్నారు. విద్య, వైద్య, రాజకీయ, ఉద్యోగ పదోన్నతుల్లో బీసీలు అన్ని సామాజిక వర్గాలకంటే హీనస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పుడు చేతివృత్తులకు లక్ష రూపాయాలంటూ ఎన్నికల స్టంట్‌కు తెరతీసిందన్నారు. ఇది ముమ్మాటికీ ఓట్లకోసం లక్ష సాయం అనడంలో అతిశయోక్తి లేదన్నారు. అటు కేంద్రం ఇటు రాష్టం బీసీలను మోసం చేస్తూ కేవలం ఓటుబ్యాంకు గానే వాడుకుంటున్నారని ఆక్రోశం వెళ్లగక్కారు. దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు అందుకుంటున్న వర్గాల స్థితిగతులకంటే దౌర్భాగ్య స్థితిలో బీసీలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. బీసీల కష్టాలూ కన్నీళ్లను కల్లుండి చూడలేని, చెవులుండీ వినలేని పాలకులకు బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వాల వైఖరి చూస్తుంటే మేం బీసీలమా లేక ఓసీలమా అనే సందిగ్ధంలో ఉన్నామన్నారు. ఇంత జరుగుతున్నా బీసీలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించలేకపోవడం శోచనీయమన్నారు. బీసీ యువత, విద్యార్థులు, మేధావులు, కుల, ప్రజా సంఘాలు, రాజకీయ వేత్తలు పోరాటం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నలమాస విక్రంజ్ తోట సురేష్, కొండి సాయికిరణ్ నేత, ఆవేత్, జగదీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమల కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

క్యాబినెట్ సమావేశంలో గొర్రెల పంపిణీ పై స్పష్టత ప్రభుత్వానికి లేదని నిరసిస్తూ ఈ నెల 22న తలపెట్టిన గొల్ల కురుమల కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పిలుపు నిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలోగొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రమేష్ పాల్గొని మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని అన్నారే తప్ప ఒక్క స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారని అన్నారు.రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ ఇచ్చినమాటలను పూర్తిగా మర్చిపోయారు అన్నారు. వారం రోజుల్లో గొర్రెలను పంపిణీ చేస్తామని చేసిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. గొల్ల కురుమలకు గొర్రెలకు బదులుగా నదులు నగదు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాళ్ళు డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీన కలెక్టరేట్ల ఎదుట నిర్వహించు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జనగామ టౌన్ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షలు జీగారి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయన బాలరాజులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్లకూరుమలకు 2017 సంవత్సరంలో గొర్రెల పంపిణీ చేపట్టిన విషయం అందరికి తెలిసినదే మొదటి విడుత గొర్రెల పంపిణిలో అనేక మైన అక్రమాలు జరిగి గొల్లకూరుమలకు గొర్రెల పంపిణితో ఎలాంటి ఉపయోగం లేదు మధ్య దళరీలు, కొంతమంది డాక్టర్‌లు, కొంతమంది రాజకీయ నాయకులు బాగుపడ్డారు. ఇట్టి విషయం జీఎంపీఎస్ రాష్ట్ర కమీటి. ఆధ్వర్యంలో అనేకమర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన అవినీతికి పాల్పడిన వారిపైన చర్యలు తీసుకోలేదు. రెండోసారి అధికారం చేపట్టడం కోసం రెండోవిడుత గొర్రెల పంపిణీకి గొల్లకూరుమలను వేలాది మందిని డీడీలు కట్టించి నాల్గు సంవత్సరాలు గడిచిన గొర్రెల పంపిణీకి ప్రభుత్వం చేపట్టే విషయంలో గొల్లకూరుమల పైన సవితి తల్లి ప్రేమ చూపించి, రాష్ట్రంలో ఎక్కడ ఉపఎన్నికలు వస్తే అక్కడే గొర్రెలు పంపిణీ చెపట్టి చేతులు దులుపుకున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన కూడ గొర్రెలు పంపిణీ చేయలేదు. కార్యక్రమంలు జరుగకుండా మీటింగ్‌కు రెండు రోజుల ముందు గొర్రెల పంపిణీ ఈ వారంలో చేపట్టడానికి ప్రభుత్వం సీద్ధంగా ఉందని పేపర్ ప్రకటన చేసి గొల్లకూరుమలను మోసం చేయుటకు తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వంకు వంతపలుకుతూన్నాడు తప్ప గొల్ల కురుమలకు న్యాయం చేయలేకపోతున్న మంత్రిఅని త్రీవ్రంగా విమర్శలు చేశారు. రెండోవిడుత గొర్రెల పంపిణీకి మన జనగాం జిల్లాలో 4499 మందికి గొర్రెల పంపిణీ జరుగవలసి ఉండగా ఈమధ్యలో జిల్లాలో 2563 మంది డీడీలు తీసియున్నారు. వారికీ లినగదు బదిలీ ఇవ్వాలని జిల్లాలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జిల్లా కలెక్టర్, జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీలకు జీఎంపీఎస్ జిల్లా కమీటి ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ గొర్రెల పంపిణీ విషయంలో ఎలాంటి మార్పులు రాలేదు. గొల్లకురుల డిమాండ్స్‌ను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 22న సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు నివ్వడం జరిగింది. కావున మండలంలోని గొల్లకూరుమలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.